
మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

విలేకరులు కావలెను



శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీ చక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV ల్లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం..
ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

సంపుటి 10 | సంచిక 188 | కర్నూలు | మంగళవారం ఆగష్టు 05 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలి

**ఒక పరిశ్రమ వేస్ట్..మరో పరిశ్రమకు ముడిసరుకు**
**విజన్, పీపుల్, నేచర్, -టెక్నాలజీలకు ప్రాధాన్యం**
**అభివృద్ధి సూచికలపై సెం చంద్రబాబు సమీక్ష**



అమరావతి,ఆగస్ట్4 ): ఒక పరిశ్రమలో తయారైన వేస్ట్ మరో పరిశ్రమకు ముడి సరకు అయ్యేలా సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలని సిఎం చంద్రబాబు సూచించారు. అత్యుత్తమ సాంకేతికతను పాలనకు అనుసంధానించి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఉత్పత్తులకు విలువ జోడింపు కీలకమన్న సీఎం.. దాని ద్వారానే రాష్ట్ర స్థూల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. విజన్, పీపుల్, నేచర్, -టెక్నాలజీలకు ప్రాధాన్యమిస్తూ చేసే పాలనతో అత్యుత్తమ ఫలితాలు వస్తాయని సీఎం చంద్రబాబు అన్నారు. నాణ్యమైన జీవన ప్రమాణాలను సాధించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, అభివృద్ధి సూచికలపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ఆర్థికాభివృద్ధితో పాటు రాష్ట్రంలోని ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాలు ముఖ్యమని సీఎం అన్నారు. కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని పథకాలు, కార్యక్రమాలు రూపొందించాలని.. కనీస అవసరాలు అందించాలని దిశానిర్దేశం చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో తలసరి ఆదాయం రూ.3,47,871 సాధించాలని, దానికి అనుగుణంగా 2029 నాటికి రూ. 5.42 లక్షలు తలసరి ఆదాయం లక్ష్యంగా పెట్టు-కోవాలన్నారు. ప్రభుత్వ శాఖలు ఆయా రంగాల్లో ముందస్తు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక లక్ష్యాలకు అనుగుణంగా విజన్ ఉండాలన్నారు. పథకాలతో పాటు- వారి ఆదాయాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మైనింగ్, వ్యవసాయ ఉత్పత్తుల్లో జీవీఏ ప్రధాన అంశమన్నారు. జీఎస్డీపీ వృద్ధి చెందితేనే ప్రజలకు మరింత సంక్షేమం, అభివృద్ధి అందించగలమని చెప్పారు. అత్యధిక తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రంగా ఏపీ తయారు కావాలని సీఎం ఆకాంక్షించారు.

## మద్యం ఆదాయమే కాదు...ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యం

**గత ప్రభుత్వంలో నాణ్యతలేని మద్యంతో ప్రజల ప్రాణాలు హరించారు.**
**మద్యం పాలసీపై అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష**

అమరావతి,ఆగస్ట్4 : మద్యం పాలసీ అనగానే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలైనా ఆదాయం గురించి చూస్తాయని... కానీ మద్యం పాలసీ అంటే ఆదాయమే కాదని.. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉన్న మద్యం ద్వారా మద్యం వినియోగదారుల ఆరోగ్యాన్ని చాలా వరకు కాపాడవచ్చని సీఎం అన్నారు. మద్యం పాలసీ అంటే ఆదాయం మాత్రమే అని భావించొద్దని...ప్రజల ఆరోగ్యాలు ప్రధానమైన అంశమనే విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మద్యం కారణంగా కొన్ని లక్షల కుటుంబాలు నష్టపోయాయన్న విషయాన్ని సీఎం గుర్తుచేశారు. పేదల ఇల్లు, ఒల్లు గుల్ల కాకుండా చూడాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు. సోమవారం సీఎం చంద్రబాబు సచివాలయంలో ఆబ్కారీ శాఖపై రివ్యూ చేశారు. మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ప్రస్తుతం ఉన్న బార్ పాలసీ గడువు తీరడంతో.... సెప్టెంబర్ 1 నుంచి కొత్త పాలసీ రావాల్సి ఉంది. అధికారులు సీఎంకు కొత్త పాలసీపై ప్రతిపాదనలు వివరించారు. మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదిక, ప్రతిపాదనల ఆధారంగా కొత్త పాలసీకి రూపకల్పన చేసినట్లు- సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 840 బార్లు ఉన్నాయి. కొత్త పాలసీలో లాటరీ పద్దతి ద్వారా బార్లకు అనుమతులు ఇస్తారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ.55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ.75 లక్షల చొప్పున లైసెన్స్ ఫీజు ఏడాదికి పెట్టాలనే సూచన మంత్రివర్గ ఉప సంఘం నుంచి వచ్చింది. కొత్త పాలసీలో అప్లికేషన్ ఫీజ్, లైసెన్స్ ఫీజు ద్వారా రూ.700 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ప్రతి బార్ కు కనీసం 4 అప్లికేషన్లు రావాలనే నిబంధనను పెట్టనున్నారు. బార్ పాలసీలో కూడా గీత కులాలకు 10 శాతం బార్లు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. లిక్కర్ షాపుల్లో ఎలా అయితే 10 శాతం వారికి ఇచ్చారో...అదే విధంగా బార్లలో కూడా ఆ వర్గాలకు బార్లు కేటాయించనున్నారు. పొరుగు రాష్ట్రాల పరిధిలో సరిహద్దుల్లో లిక్కర్ సేల్స్ పెరగడానికి గల కారణాలు కూడా అధికారులు సీఎంకు వివరించారు. ఏపీలో రేట్లు తగ్గడం, అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండడం, నాణ్యమైన మద్యం దొరకడంతో మన రాష్ట్రానికి చెందిన మద్యం వినియోగదారులు ఇక్కడే మద్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. దీంతో మన దగ్గర సరిహద్దు ప్రాంతాల్లోని లిక్కర్ షాపుల్లో సేల్స్ పెరగగా.... పొరుగు రాష్ట్రాల్లో సేల్స్ తగ్గాయని అధికారులు తెలిపారు. గతంలో మన రాష్ట్రంలో నాణ్యమైన మద్యం లేకపోవడం, అధిక ధరలు, మంచి బ్రాండ్లు దొరక్క పోవడం వల్ల పొరుగు రాష్ట్రాలకు వెళ్లి మద్యం తాగేవాళ్లని గుర్తు చేశారు.



## కాళేశ్వరం అప్పులపై వడ్డీ తగ్గించే అంశం

**ప్రాజెక్టు పూర్తి చేస్తే పరిశీలిస్తామన్న కేంద్రం**
**లోక్‌సభలో ఎంపి చామల ప్రశ్నకు సమాధానం**

న్యూఢిల్లీ,ఆగస్ట్4 కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేస్తే అప్పులపై వడ్డీ తగ్గించే అంశాన్ని పరిశీలిస్తామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రుణాల చెల్లింపు, రీ షెడ్యూల్ మార్పు చేస్తే ఆర్బీఐ నిబంధనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఖాతా స్టాండర్డ్ నుంచి సబ్ స్టాండర్డ్‌కు డౌన్ గ్రేడ్ అవుతుందని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది. తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు లోక్‌సభలో కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయి. ప్రాజెక్టు స్పెషల్ పర్పస్ వెహికల్‌కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ రుణాలు ఇచ్చాయి. పీఎఫ్‌సీ, ఆర్ఈసీ లాంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు.. వివిధ మార్గాల్లో నిధులను సేకరిస్తాయి. వాటికయ్యే ఖర్చుల ఆధారంగా వడ్డీ రేట్లను నిర్ణయిస్తారు. ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్ఈసీ పొడిగించింది. ప్రాజెక్టు పూర్తయిన తర్వాతే రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపును పరిశీలిస్తాం అని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది.కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల రిస్ట్రక్చర్‌కు తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయని కేంద్రమంత్రి పంకజ్ చౌదరి గుర్తుచేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్ఈసీ పొడిగించిందని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపు పరిశీలిస్తామని చెప్పుకొచ్చారు.

## రాష్ట్రపతితో మోదీ, అమిత్‌షా సమావేశం వెనుక కారణం ఇదేనట

న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్ కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించనున్నారనే ప్రచారం ఒక్కసారిగా ఊపందుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఆదివారంనాడు ఒకరి తరువాత మరొకరు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తో సమావేశమయ్యారు. రాష్ట్రపతి భవన్ ఈ విషయాన్ని సోషల్ మీడియాలో ధ్రువీకరించింది. అయితే ఈ సమావేశాల వెనుక కారణం ఏమిటనేది మాత్రం స్పష్టం చేయలేదు. అమిత్‌షా తన కసరత్తులో భాగంగా పలువురు బీజేపీ నేతలు, అప్పటి జమ్మూకశ్మీర్ రాష్ట్ర బీజేపీ చీఫ్‌లతో సమావేశమైనట్టు కూడా చెబుతున్నారు. ప్రధానమంత్రి మోదీ సైతం మంగళవారంనాడు ఎన్డీయే ఎంపీలతో కీలక సమావేశం జరుపనున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం.



ఆగస్టు 5న 370వ అధికరణ రద్దు యానివర్సిరీ కావడంతో ఆరోజు కీలక ప్రకటన ఏదో ఉండవచ్చని, ముందస్తు కసరత్తులో భాగంగానే కీలక సమావేశాలు జరుగుతున్నాయని ఊహాగానాలు వెలువడుతున్నాయి.కాగా, ఈనెల మొదటి రెండు రోజుల్లో జమ్మూకశ్మీర్ బీజేపీ మాజీ చీఫ్ సత్ పాల్ శర్మ, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ కవీందర్ గుప్తాలతో అమిత్‌షా సమావేశమయ్యారు. ఆల్ జమ్మూ అండ్ కశ్మీర్ షియా అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్రాన్ రజా అన్సారి సైతం సోమవారంనాడు అమిత్‌షాతో సమావేశమయ్యారు.ఢిల్లీలో వరుస సమావేశాల నేపథ్యంలో ఆగస్టు 5న కీలక ప్రకటన వెలువడే అవకాశాలపై సోషల్ మీడియాలోనూ చర్చ జరుగుతోంది. దీనిపై రిటైర్డ్ ఆర్మీ అధికారి, రచయిత కన్వల్ జీత్ సింగ్ ధిల్లాన్ మాట్లాడుతూ, కశ్మీర్‌లో శాంతి కోసం ఎన్నో విలువైన ప్రాణాలను కోల్పోయామని, ఆ కారణంగా ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోరాదని అన్నారు. శాంతి పునరుద్ధరణ ప్రక్రియ కొనసాగుతున్నందున్న పరిస్థితి మొత్తం సానుకూలమయ్యేంత వరకూ వేచిచూడాలని, హడావిడి నిర్ణయం మంచిది కాదని చెప్పారు. రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తారనే బలమైన ఊహాగానాలు వస్తున్న విషయం నిజమేనని జియోపొలిటికల్ విశ్లేషకులు ఆర్తి టికూ సింగ్ అన్నారు.

## ఝార్ఖండ్ మాజీ సిఎం శిబూ సోరేన్ కన్నుమూత

**ఎక్స్ వేదికగా వెల్లడించిన ఝార్ఖండ్ సిఎం హేమంత్**
**సంతాపం ప్రకటించిన రాష్ట్రపతి ముర్ము,ప్రధాని మోడీ**

రాంచి,ఆగస్ట్4 ): ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూసోరెన్ (81) కన్నుమూశారు. మూత్రపిండాల సమస్యతో బాధపడుతూ దిల్లీలోని గంగారాం ఆస్పత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన కుమారుడు, ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. మన ప్రియనేత దిషోమ్ గురూజీ మనల్ని విడిచివెళ్లిపోయారు. నాకు సర్వం కోల్పోయినట్టుగా ఉంది' అని ఉద్వేగపూరితంగా రాసుకొచ్చారు. ప్రస్తుతం బిహార్‌లో భాగమైన రామ్‌గఢ్ జిల్లాలో శిబూసోరెన్ జన్మించారు. ఆయన సతీమణి పేరు రూపీ సోరెన్. ఆయనకు నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు హేమంత్, బసంత్, దుర్గా సోరెన్. కుమార్తె పేరు అంజలి. 2009లో దుర్గా సోరెన్ మృతి చెందారు. బసంత్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు.

## సూపర్ సిక్స్ హామీల్లో ఉచిత బస్సు ప్రయాణం

**ఆగస్ట్ 15నుంచి అమలుకు చర్యలు: మంత్రి**




అమరావతి,ఆగస్ట్4 సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణం హామీని ఈ నెల 15 న తేదీ నుండి రాష్ట్రంలో అమలుకు శ్రీకారం చుడుతున్నట్లు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ పథకం అమల్లో ఎటు వంటి లోటుపాట్లు-, విమర్శలకు అవకాశం లేకుండా రాష్ట్రంలో అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించడం జరిగిందన్నారు. వారి ఆదేశాల మేరకు ఇటు-వంటి పథకాన్ని ఇప్పటికే అమలు చేస్తున్న కర్ణాటక, తమిళనాడు మరియు తెలంగాణా రాష్ట్రాల్లో అమలు తీరును పరిశీలించేందుకు ముగ్గురు మంత్రులతో కూడిన బృందం ఆయా రాష్ట్రాల్లో పర్యటించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు. ఈ నెల 6 వ తేదీన జరిగే క్యాబినెట్ సమావేశంలో దీనికి ఆమోదముద్ర లభించనుందని మంత్రి తెలిపారు. ఈ పథకాన్ని రాష్ట్రంలో సమర్థ వంతంగా అమలు పర్చేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగరిదన్నారు. ఈ పథకం క్రింద రాష్ట్రానికి చెందిన మహిళలు, ట్రాన్స్‌జెండర్లు ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ- ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ ప్రయాణించేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, అయితే ఆధార్, ఓటర్, రేషన్ కార్డులను ఐ.డి. ప్రూఫులుగా చూపించాల్సి ఉంటు-ందన్నారు. రాష్ట్రంలో ఉన్న బస్సుల్లో 74 శాతం బస్సులు అంటే 6,700 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. తద్వారా ఏడాదికి దాదాపు రూ.1,950 కోట్ల వ్యయం అవుతుందన్నారు. ఈ ఏడాది అదనంగా 3 వేల విద్యుత్ బస్సుల కొనుగోలుకు చర్యలు చేపట్టడం జరిగిందని, వచ్చే రెండేళ్లలో మరో 1,400 ఎలక్ట్రిక్ బస్సుల్లో కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. డిమాండుకు తగ్గట్టు-గా డ్రైవర్లు, మెకానిక్ ల నియామకాలను కూడా చేపడతామన్నారు.

## పిజి వైద్య కోర్సుల్లో ప్రభుత్వ కోటా

**15శాతం పనిచేసే వైద్యులకు రిజర్వ్**
**వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి**

అమరావతి,ఆగస్ట్4:2025-26 విద్యా సంవత్సరానికి పోస్ట్ గ్రాడ్యుయేట్ (పి.జి) వైద్య విద్య కోర్సుల ప్రవేశాల్లో ప్రభుత్వ వైద్యుల రిజర్వేషన్ కోటాను రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించింది. ఈ విషయంలో వైద్యారోగ్య శాఖ ప్రతిపాదనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదించారు. 2028-29 సంవత్సరంలో ప్రభుత్వాసుపత్రుల్లో క్లినికల్,నాన్ -క్లినికల్ స్పెషలిస్టుల అవసరాలను మదింపు చేసి ప్రభుత్వం రిజర్వేషన్ కోటాపై నిర్ణయం తీసుకొంది. దీంతో పాటు- ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పి హెచ్ సీ లు ) పనిచేసే వైద్యుల ఆకాంక్షలను కూడా పరిగణలోకి తీసుకుని రిజర్వేషన్ కోటా విషయంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వైద్యరోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ తెలిపారు. 2025-26 సంవత్సరంలో జరిగే పి. జి. వైద్య విద్య కోర్సుల్లో జరిగే ప్రవేశాలల్లో 7 క్లినికల్ సబ్జెక్టుల్లో ప్రభుత్వ పిహెచ్ సీ వైద్యులకు 15శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పిడియాట్రిక్స్, గైనకాలజీ, ఎనస్తీషియా, ఎమర్జెన్సీ మెడిసిన్ మరియు రైడియాలజీ కోర్సుల్లో ఈ మేరకు రిజర్వేషన్ కల్పించారు. మొత్తం 17 కోర్సుల్లో పి. జి ప్రవేశాలు జరుగుతాయి. ప్రవేశాలు జరిగే మొత్తం 9నాన్ - క్లినికల్ కోర్సుల్లో 30 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విభాగాలు హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, బయో కెమిస్ట్రీ, ఏనాటమీ, ఫిజియాలజీ, ఫొరెన్సిక్ మెడిసిన్, మైక్రోయ్బాలజీ, పాథాలజీ, సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్. 1144 ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే 2288 వైద్యుల ఆశలు, ఆకాంక్షలను కూడా దృష్టిలో పెట్టుకుని రిజర్వేషన్ పై నిర్ణయం తీసుకున్నామని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మంత్రిత్వ శాఖ కార్యదర్శి తో కూడిన ఆరుగురు ఉన్నతాధికారుల కమిటీ- 2028-29 సంవత్సరంలో స్పెషలిస్ట్ ల అవసరం పై మదింపు చేసి వివిధ విభాగాల్లో అవసరాలను గుర్తిస్తూ నివేదిక ఇచ్చిందని మంత్రి వివరించారు. ఉన్నత విద్య పొందాలనే ప్రభుత్వ వైద్యుల ఆశలు, ఆకాంక్షలను కూడా తీసుకుని అవసరాల కంటే ఎక్కువగా ప్రభుత్వ వైద్యులకు పి.జి కోర్సుల్లో రిజర్వేషన్లు కల్పించాలని మంత్రి వెల్లడించారు.

# సంపాదకీయం

## ఆంక్షలకు భయపడితే రూ.౯౬ వేల కోట్ల భారం!

అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధాన్ని మొదలు పెట్టినప్పుడు.. ఉద్యోగాలను, తయారీని తిరిగి తమ దేశానికి తీసుకు రావడం, వాణిజ్య లోటును తగ్గించడం, ప్రపంచవ్యాప్తంగా పోటీ పడుతున్న అమెరికా కంపెనీలకు మరింత పారదర్శక వాతావరణాన్ని సృష్టించడం తన లక్ష్యమని చెప్పారు.అయితే, నెలల తరబడి చర్చల తర్వాత అమెరికా డిమాండ్లను నెరవేర్చేందుకు చాలా దేశాలు నిరాకరించడంతో, ఆయన వ్యూహం కఠినాత్మకంగా మారింది.అమెరికా కంపెనీలు చాలాకాలంగా వివిధ దేశాలలో తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి.ట్రంప్ తన తొలి పదవీ కాలంలో చైనా ఎగుమతులపై సుంకాలను విధించినప్పుడు, బీజింగ్‌లో ఉన్న అమెరికా కంపెనీలు తమపై పడే ప్రభావాన్ని తగ్గించుకునేందుకు నానా తంటాలు పడ్డాయి.భారత్ అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదరకపోవడంతో అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ 25 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. అలాగే రష్యా నుంచి చమురు దిగుమతులు చేసుకుంటే అదనంగా పెనాల్టీలు విధిస్తామని, వెంటనే రష్యా ఆయిల్ కొనుగోలు ఆపేయాలని హెచ్చరించారు. అయితే, రష్యా నుంచి తక్కువ ధరకే ఆయిల్ కొంటున్న భారత్ ఇప్పుడు ట్రంప్ బెదిరింపులకు భయపడి ఆపేస్తే భారీగా భారం మోయాల్సి వస్తుంది. ప్రతి ఏడాది రూ.96 వేల కోట్ల వరకు భారం పడుతుందిభారత్ నుంచి తమ దేశంలోకి దిగుమతి అయ్యే వస్తువులపై 25 శాతం సుంకాలు, అదనంగా జరిమానాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఆగస్టు 1వ తేదీ నుంచే ఈ సుంకాలను అమలులోకి తీసుకొచ్చారు. అయితే, అదనంగా విధించే పెనాల్టీలపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే, రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు ఆపకపోతే భారీగా పెనాల్టీలు తప్పవని ట్రంప్ బెదిరింపులకు దిగిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ట్రంప్ బెదిరింపులకు భారత్ భయపడి రష్యా చమురు దిగుమతులను తగ్గించుకున్నట్లయితే భారీగా భారం మోయాల్సి వస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు. రష్యా చమురు దిగుమతులను తగ్గిస్తే ఇండియాపై ప్రతిసంవత్సరం 9-11 బిలియన్ డాలర్ల మేర అంటే సుమారు రూ.78000- 96000 కోట్ల వరకు భారం పడవచ్చని అంచనా వేస్తున్నారు.ప్రస్తుతం ప్రపంచంలో మూడో అతిపెద్ద చమురు వినియోగదారు, దిగుమతిదారుగా భారత్ ఉంది. 2022లో రష్యా- ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైంది. ఆ తర్వాత రష్యా చమురుపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించాయి. ఈ క్రమంలో చమురు ఎగుమతులు పెంచుకునేందుకు రష్యా రాయితీలు ప్రకటించింది. ఈ పరిస్థితులను సద్వినియోగం చేసుకున్న భారత్ రాయితీ ధరలకే రష్యా నుంచి భారీగా చమురు దిగుమతి చేసుకుని గణనీయంగా లబ్ధి పొందింది. ఉక్రెయిన్‌తో యుద్ధానికి ముందు భారత చమురు దిగుమతుల్లో రష్యా చమురు వాటా 0.2 శాతం కంటే తక్కువే. కానీ, ఇప్పుడు అది 35-40 శాతానికి పెరిగింది. ఫలితంగా భారత దిగుమతి భారత్ గణనీయంగా తగ్గింది. రిటైల్ ఇంధన ధరలు, ద్రవ్యోల్బణం అదుపులో ఉండేందుకు దోహదపడింది.రష్యా నుంచి దిగుమతి అయిన రాయితీ క్రూడ్ ఆయిల్‌ను శుద్ధి చేసి, ఆ దేశంపై ఆంక్షలు విధించిన దేశాలకు భారత్ ఎగుమతి చేసింది. ఈ ద్విముఖ వ్యూహంతో భారత్ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు భారీగా లాభం పొందాయి. అయితే, ఇప్పుడు భారత వస్తువులపై 25 శాతం టారిఫ్ విధిస్తామని అమెరికా ప్రకటించింది. రష్యా ఆయిల్, ఆయుధాలు కొంటే అదనంగా పెనాల్టీలు వేస్తామని హెచ్చరించింది. ఈ 25 శాతం సుంకాలు ఇప్పటికే నోటిఫై చేసింది. కానీ, పెనాల్టీలపై స్పష్టత లేదు. రష్యా చమురు నుంచి ఉత్పత్తి చేసే వాటి దిగుమతులపై 2026, జనవరి నుంచి యూరోపియన్ యూనియన్ నిషేధం విధించింది. ఈ నిర్ణయం భారత ఆయిల్ సంస్థలకు ఇబ్బందులు రెట్టింపు చేస్తుంది.గత సంవత్సరం ముడి చమురు దిగుమతులపై భారత్ 137 బిలియన్ డాలర్ల మేర ఖర్చు చేసింది. భారత్‌లోకి రోజుకు 1.7-2 మిలియన్ బ్యారెళ్ల రష్యా ఆయిల్ దిగుమతి అయింది. ఇందులో రిలయన్స్ ఇండస్ట్రీస్, నయారా వాటానే 50 శాతం కంటే ఎక్కువ. అయితే రష్యా చమురు దిగ్గజం రాస్ నెస్టుకు చెందిన నయారాపై ఐరోపా సమాఖ్య ఆంక్షలు విధించింది. ప్రస్తుతం ఐరోపాకు అతిపెద్ద ఆయిల్ ఎక్స్‌పోర్టర్ గా రిలయన్స్ ఉంది. 2024లో చూసుకుంటే రోజుకు సగటున 2 లక్షల బ్యారెళ్లు, 2025లో ఇప్పటి వరకు రోజుకు 1,85,000 బ్యారెళ్లను ఎగుమతి చేసింది. రష్యా చమురుతో రెండేళ్లలో రిలయన్స్ భారీగా మార్జిన్లను పెంచుకుంది. అయితే, తాజా ఆంక్షలతో ఇతర మార్కెట్లపై దృష్టి సారించాల్సిన అవసరం ఏర్పడింది.మరో వైపు ఆసియా దేశాలతో అమెరికా జరుపుతున్న చర్చలలో ట్రాన్స్‌షిప్పింగ్ అనేది అతిపెద్ద అంశంగా ఉంది.వియత్నాం దిగుమతులు 20 శాతం అమెరికా లెవీని ఎదుర్కొంటుండగా, ట్రాన్స్‌షిప్డ్ గూడ్స్ అయితే 40 శాతం చెల్లించాల్సి వస్తుందని ట్రంప్ చెబుతున్నారు.సెమీకండక్టర్లు వంటివాటి తయారీకి కూడా ఇది చాలా కష్టం. ఎందుకంటే, ప్రపంచ చిప్‌లలో సగానికి పైగా, ముఖ్యంగా అధునాతనమైన వాటిలో ఎక్కువ భాగం తైవాన్ నుంచే వస్తున్నాయి. వీటికి ప్రస్తుతం 20 శాతం టారిఫ్‌ను చెల్లించాలి.ఇప్పుడు ఈబే వంటి అమెరికన్ సైట్లు కూడా ఈ మినహాయింపును కోల్పోయాయి. దీంతో, అమెరికా కస్టమర్లు కొనుగోలు చేసే సెకండ్ హ్యాండ్, వింటేజ్, చేతితో తయారు చేసిన వస్తువుల ధరలు విపరీతంగా పెరగనున్నాయి.అమెరికన్ల కోసం ఈ టారిఫ్‌లతో బ్యాటింగ్ చేస్తున్నట్లు అధ్యక్షుడు ట్రంప్ చెబుతున్నారు.కానీ, ప్రపంచీకరణ అయిన ఈ సమాజంలో అమెరికా కంపెనీలు, వినియోగదారులు కూడా బాధితులు అవ్వొచ్చు.

# పిజిఆర్ఎస్ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, ఆగస్టు 04 (శ్రీచక్ర): పిజిఆర్ఎస్ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకూడదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు..ఈ రోజు ఎక్కువగా పిజిఆర్ఎస్ లో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, గురుకుల పాఠశాలల సీట్లు అర్జీలు ఎక్కువగా వచ్చాయన్నారు.. ఈ అర్జీలకు సంబంధించిన శాఖల అధికారులు ప్రతి కేసు పై ప్రత్యేక దృష్టి సారించి, ఎంపిడిఓ, సచివాలయ సిబ్బందితో మాట్లాడి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. తల్లికి వందనం గ్రీవెన్స్ కు సంబంధించి ఎంపీడీవో ల పరిధిలో పెండింగ్ ఉన్న అర్జీలను జిల్లా పరిషత్ సీఈఓ, తహసీల్దార్ ల వద్ద పెండింగ్ లో ఉన్న అర్జీలను డి ఆర్ ఓ పర్యవేక్షించి, వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.వీటిని పరిష్కరించకపోతే మళ్లీ మళ్ళీ ఇవే సమస్యలు వస్తున్నాయన్నారు.. రెవెన్యూ కు సంబంధించిన దరఖాస్తులను తహసీల్దార్ లు ఏ విధంగా పరిష్కరిస్తున్నారని పరిశీలించాలని ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు ఆర్డీఓ, పత్తికొండ ఆర్డీఓ లను, గ్రీవెన్స్ స్పెషల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు... ఈ అంశం పై వచ్చే వారం సమీక్ష నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను సక్రమంగా పరిష్కారం చేశారా లేదా అని ఆడిట్ చేయాల్సి ఉందన్నారు.. ఆడిట్ చేయడంలో దేవాదాయ శాఖ, జిల్లా నీటి వనరుల శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, పశు సంవర్ధక శాఖ, వక్ఫ్ బోర్డు శాఖల వద్ద ఆడిట్ పెండింగ్





లో ఉందని, త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. అర్జీల ఆడిట్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు... అదే విధంగా లాగిన్ లో వచ్చిన అర్జీలను కొన్ని శాఖలు ఎప్పటికప్పుడు చూడడం లేదని, అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 10, కర్నూలు ఆర్డీఓ వద్ద 6, పత్తికొండ ఆర్డీఓ వద్ద 7, కలెక్టరేట్ ఏవో వద్ద 2, సర్వే ఏడి, డిఆర్డిఏ పిడి, హౌసింగ్ పిడి, ఇరిగేషన్ ఎస్ఈ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, వక్ఫ్ బోర్డు ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్నాయని, వాటిని బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.×కలెక్టరేట్ కార్యాలయాల్లో పరిశుభ్రత పాటించాలికలెక్టరేట్ లో ఉన్న కార్యాలయాల పరిసరాల్లో చెత్త చెదారం లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని ఇప్పటికే పలుమార్లు చెప్పడం జరిగిందని, అయినప్పటికీ, టీ గ్లాసులు,ప్లేట్స్ కిందకు పడేస్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు..ప్రతి నెల 3 వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, అలాంటిది కలెక్టరేట్ పరిసరాలు శుభ్రంగా లేకపోతే ఎలా అని కలెక్టర్ ప్రశ్నించారు..కలెక్టరేట్ కార్యాలయాల పరిసరాల్లో ఎటువంటి చెత్త చెదారం పడవేయకుండా సిబ్బందికి ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ హెచ్ఓడి లను ఆదేశించారు.... ఈ అంశం పై హెచ్ఓడి లతో సమావేశం నిర్వహించుకుని కలెక్టరేట్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు.... ఎక్కడైనా చెత్త కనపడితే వారి మీద పెనాల్టీ విధించడం తో పాటు డిసిప్లినరీ యాక్షన్ తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు. అలాగే అక్టోబర్ 2 వ తేది నుండి సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం పై పూర్తి నిషేధం ఉంటుందన్నారు... కలెక్టరేట్ కార్యాలయాల్లో ఇప్పటి నుండే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం నిషేధించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సర్వతోముఖాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం

**ఆగస్టు15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం**

**పరిశ్రమలు వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి. జి. భరత్**

కర్నూలు, ఆగస్టు 4 (శ్రీచక్ర): మహిళల సర్వతోముఖాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటూ ఉందని కుట్టు మిషన్ల శిక్షణ పూర్తి చేసుకుంటున్న మహిళలతో పరిశ్రమలు వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ తెలియజేశారు. కర్నూలు కెవిఆర్ కళాశాల ప్రాంగణంలో మహిళలకు ఏప్రిల్ 15న ప్రారంభించబడిన కుట్టు మిషన్ల శిక్షణ మరికొద్ది రోజులలో 100 రోజులు పూర్తి చేసుకోనున్న సందర్భంగా మహిళలు మంత్రిని ఆహ్వానించారు. వారు ఏర్పాటుచేసిన సమావేశాన్ని ఉద్దేశించి మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం మహిళా అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. ఇందులో భాగంగానే తల్లికి వందనం పేరుతో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి చదువుల నిమిత్తం ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని దీనిని సద్వినియోగం చేసుకొని పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని మంత్రి తెలిపారు. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల సరఫరా, అలాగే ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబడుతుందని తెలియజేశారు.నాకు తెలిసిన కుటుంబం కర్నూలు లో కుట్టు మిషన్ల ద్వారా నెలకు 5 లక్షల రూపాయలు సంపాదించారని తెలిపారు. ముఖ్యంగా ఆడవారి దుస్తులు కుట్టడానికి ఎక్కువ ఖరీదు ఉంటుందని మా ఇంటి





మహిళలు తెలుపుతూ ఉంటారని తెలియజేశారు. మీరు కూడా ధృడ సంకల్పంతో కష్టపడితే మీ భర్త, మీ పిల్లలకంటే ఎక్కువ సంపాదించే అవకాశం ఉందని, మహిళలు ఈశిక్షణ ను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే మీకు బొమ్మలు తయారు చేసే నైపుణ్యాన్ని కూడా అందించే చర్యలు చేపడుతామని తెలిపారు. మీకు ఇచ్చే శిక్షణతో మీకు ఇతర కంపెనీలతో అనుసంధానం చేయించి మీ నైపుణ్యానికి తగ్గ ఫలితం వచ్చేలాగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళలకు ఇంత మంచి సౌకర్యం, శిక్షణ కల్పించిన నా సొంత టీం కు మరియు బీసీ కార్పొరేషన్ కు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని మంత్రి తెలియజేశారు.ఈ సందర్భంగా బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బేసిక్ టైలరింగ్ శిక్షణ పథకం కు బిసి, ఈబీసీ మహిళలను ఎంచుకోవడం జరిగిందని కర్నూలు జిల్లాలో 3440 మంది మహిళల కి శిక్షణ ఇస్తున్నామని, శిక్షణ కు 75% రోజులు హాజరైన మహిళలకు టైలర్ మోడల్ కుట్టు మిషన్ ఉచితంగా ఇవ్వబడుతుందని, అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణ కోర్సులో ప్రవేశం కల్పించే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సంజీవలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మహిళలకు అన్ని విధాల మంచి జరిగే చర్యలు తీసుకుంటున్నారని భవిష్యత్తులో స్కూలు పిల్లల యూనిఫారంలు కుట్టే ఆర్డర్లు శిక్షణ పొందిన మహిళలకు వచ్చే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ సతీష్ రెడ్డి, కోఆర్డినేటర్ ప్రభావతి ఇన్స్ట్రక్టర్ రజని ఈ కార్యక్రమం గురించి ప్రసంగించారు. అనంతరం మహిళలు మంత్రికి సన్మానం చేసి మంత్రిచే కేక్ కట్ చేయించారు. ఈ సమావేశానికి బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్ హుస్సేన్ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ సతీష్ రెడ్డి, కార్పొరేటర్ పరమేష్, ప్రభావతి, రజని మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ రాఘవేంద్రుడి ఆరాధన మహోత్సవాలు తిలకించేందుకు రారండి...

**-8 నుంచి 14వరకు 354వ సప్త ఆరాధన మహోత్సవాలు**

**-గర్భగుడి స్థంబాలకు స్వర్ణ కవచాల అలంకరణ**

**-దక్షిణ ప్రాకారంలో శిలామంటపానికి స్వర్ణ తాపడం అలంకరణ**

**-సమావేశంలో పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు ప్రసంగం**

మంత్రాలయం, ఆగస్టు 4,(శ్రీచక్ర) :ఆంధ్ర, కర్నాటక సరిహద్దు ప్రాంతమైన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయంలో జరుగు శ్రీ రాఘవేంద్ర స్వామి 354 వ సప్త ఆరాధన ఉత్సవాలు తిలకించేందుకు వివిధ రాష్ట్రాల భక్తులు, ప్రజలు తండోపతండాలుగా తరలి రావాలని శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు పిలుపునిచ్చారు.సోమవారం శ్రీ మఠంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఈ నెల 8 నుంచి 14 వరకు శ్రీ రాఘవేంద్ర స్వామి 354వ సప్త ఆరాధన మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఉత్సవాలు ప్రారంభోత్సవంలో భాగంగా ఆగస్టు 8 న ద్వజారోహన, ధాన్య , అశ్వ, గజ, లక్ష్మీ పూజలు నిర్వహిస్తారు.యోగీంద్ర కళామంటపలో జ్యోతి ప్రజ్వలన చేసి సంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభిస్తారు. యోగీంద్ర కళామంటపలో ప్రముఖుల ప్రసంగం, సన్మాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 9వ తేదీ నూతనంగా నిర్మించిన పుష్కరిణిలో రాఘవ రాయలకు తెప్పోత్సవం జరుగుతుంది. స్వామి వారికి తిరుమల తిరుపతి దేవస్థానం, కంచి,శ్రీరంగం నుంచి శ్రీ రంగనాథ్ స్వామి ఆలయాల నుంచి పట్టువస్త్రముల సమర్పణ కార్యక్రమం ఉంటుందన్నారు. 10 వ తేదిపూర్వారాధన సందర్భంగా శ్రీరాఘవేంద్ర స్వామి అవతారమైన శ్రీ ప్రహ్లాద రాయలకు రజత సింహ వాహన మహోత్సవం ఉంటుందన్నారు. ప్రముఖుల ప్రవచనాలు ఉంటాయన్నారు. 11న మధ్యారాధన వేడుకలు పురస్కరించుకుని శ్రీ రాఘవేంద్ర స్వామిమూలబృందావనాన్నికివిశేష క్షీరాభిశేకం, గజవాహనోత్సవం, రజత, సువర్ణ రథోత్సవంపై శ్రీ ప్రహ్లాద రాయలను మఠం ప్రాకారంలో అశేష భక్తుల నడుమ అంగరంగ వైభవంగా














ఊరేగించటం జరుగుతుందన్నారు. 12న ఉత్తరారాధన సందర్భంగా మహారథోత్సవంపై శ్రీ ప్రహ్లాద రాయలను పురవీదుల మీదుగా అశేష భక్త జనం మధ్య కన్నుల పండుగగా ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే గగన వీధుల్లో నుంచి హెలికాప్టర్ తో పూల వర్షం కురిపించడం జరుగుతుందన్నారు. 13న అశ్వ వాహన మహోత్సవం సుజ్ఞానేంద్ర తీర్థల ఆరాధన మహోత్సవం జరుగుతుందన్నారు. 14న ఉత్సవాలు ముగింపు సందర్భంగా సర్వ సపర్పణ మహోత్సవం సందర్భంగా రాత్రి ఉత్సవ మూర్తి శ్రీ ప్రహ్లాద రాయలను మఠం ప్రాకారంలో సప్త రథోత్సవం పై ఘనంగా ఊరేగించి ఉత్సవాలకు సర్వ సమర్పణోత్సవం నిర్వహిస్తారని తెలిపారు. ఏడు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు వివిధ రాష్ట్రాల నుంచి ప్రముఖులు, అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఉత్సవాల్లో శ్రీ రాఘవేంద్ర స్వామిమూల బృందావనాన్నికి భక్తుడు తయారు చేయించిన నవరత్న స్వర్ణ కవచాలతో కమనీయంగా అలంకరించడం, మూల బృందావనాన్నికి ముందు ఉన్న స్థంబాలకు స్వర్ణ కవచాల అలంకరణ చేయడం జరుగుతుందన్నారు. అలాగే మఠం దక్షిణ ప్రాకారంలో శిలామంటపంకు స్వర్ణ కవచాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ఉత్సవాలు సందర్భంగా వచ్చే భక్తుల వాహనాలు నిలిపేందుకు ఎమ్మిగనూరు రోడ్డులో పార్కింగ్, నాగలదిన్నె రోడ్డులో ఒక పార్కింగ్, మాధవరం రాయచూరు రోడ్డులోని ఎలిఫ్యాడ్ గ్రౌండ్ లో పార్కింగ్, తుంగభద్ర నది తీరంలో ఒక పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా అధికార యంత్రాంగం పూర్తి భద్రత కల్పించనుందన్నారు. ఆరాధన మహోత్సవం సందర్భంగా మఠం ఆరోగ్య కేంద్రం నుంచి రాయచూరు నుంచి ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు తెలిపారు.

# జిల్లాకు నిర్దేశించిన ఆయిల్‌పామ్ సాగు లక్ష్యాలను పూర్తి చేయాలి

### ప్రతికూల వాతావరణంలో కూడ రైతులను ఆదుకునే పంట ఆయిల్‌పామ్ పంట:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, ఆగస్టు 04 (శ్రీచక్ర): జిల్లాకు నిర్దేశించిన ఆయిల్‌పామ్ సాగు లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు..సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ఆయిల్ పామ్ సాగుకి సంబంధించిన వాల్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025 -26 సంవత్సరానికి కర్నూలు జిల్లాకు 550 హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు లక్ష్యం గా నిర్దేశించబడినదని, నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. రైతులు ఆయిల్‌పామ్ పంట సాగు చేసి లాభాలలోకి వెళ్ళాలనేది రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమన్నారు. ప్రతికూల వాతావరణంలో కూడ రైతులను ఆదుకునే పంట ఆయిల్‌పామ్ పంట అన్నారు.. జిల్లాలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలని, రైతులకు ఆయిల్ పామ్ సాగు ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్ (ఎన్.ఎమ్.ఈ.ఒ) ఆయిల్ పామ్ పథకం కింద కర్నూలు జిల్లాలో కర్నూలు, క్రిష్ణగిరి, సి.బెళగల్, కౌతాళం, ఆదోని, హోలగుంద, మంత్రాలయం, పెద్దకడుబురు, కోసిగి, నందవరం, ఎమ్మిగనూరు, హాలమర్వి మరియు గోనెగండ్ల లాంటి 13 మండలాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు.. ఎంపిక చేయబడిన 13 మండలాల్లోని నీటి వసతి కలిగిన రైతులు ఈ పథకానికి అర్హులు అని కలెక్టర్ తెలిపారు . ఈ పథకం ద్వారా రైతులకు వంద శాతం రాయితీతో మొక్కలను అందిచడం జరుగుతుందన్నారు. అదే విధంగా 4 సంవత్సరముల నిర్వహణ కొరకు ప్రతి సంవత్సరం రూ.5250/- మరియు అంతర పంట ప్రోత్సాహకానికి ప్రతి సంవత్సరం రూ.5250/- నాలుగు సంవత్సరముల వరకు రైతులకు ప్రభుత్వం ద్వారా అందినీచబడుతుందన్నారు.. రైతులు పండించిన పంటను కంపెనీల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు..ఆయిల్ పామ్ పంట అధిక ఆదాయాన్ని కలిగించే పంట అని, రైతులు ఈ పంటను పెద్ద ఎత్తున సాగు చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు, అప్మిప్ పథక సంచాలకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు..

# ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,

### ఆర్టీసీ బస్సు కండక్టర్లకు,డ్రైవర్లకు శిక్షణ, ట్రైనింగ్, తరగతులు నిర్వహించారు,





ఎమ్మిగనూరు, ఆగస్టు, 4 (శ్రీ చక్ర):-ఆగస్టు15 నుంచి ప్రతి ఒక్క మహిళకు ఆర్. టీ. సి. బస్సులలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచితంగా అమలు చేసే పథకానికి 0 టికెట్లు ఇచ్చే విధంగా ఆర్ టీ సి సిబ్బందికిమహిళా శక్తి యోజన ఆడవారికి టికెట్లు సున్నా టికెట్లను ఎలా ఇవ్వాలి అనేదానిపై ఆర్టీసీ కండక్టర్లకు,డ్రైవర్లకు,సిబ్బందికి స్థానిక డిపో మేనేజర్ సి. మద్దిలేటి నాయుడు సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే వారికి పూర్తిగా అవగాహన కలిగే విధంగా పూర్తి ట్రైనింగ్ కూడా ఇచ్చారు.స్థానిక శాసనసభ్యులు డాక్టర్ బి.వి జయ నాగేశ్వర్ రెడ్డి కొత్త బస్సులను ఓపెనింగ్ చేయుటకు ఏపీఎస్ఆర్టీసీ ఎమ్మిగనూరు బస్టాండును నాలుగు సార్లు ఆకస్మిక తనిఖీ చేశారని తెలిపారు.ప్రతిసారి మహిళలకు ఉచిత బస్సులను త్వరలోనే ప్రారంభిస్తామంటూ చెప్పడం జరిగిందని ఈ విషయంపై బి.వి.జయనాగేశ్వర్ రెడ్డి సీఎం చంద్రబాబు నాయుడుని, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ని కలిసి పదేపదే గుర్తు చేసి ఎట్టకేలకు ఆగస్టు 15 వ తేదీన పంద్రాగస్టు రోజు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని పార్టీ అధినేతకు విన్నవించుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక డిపో మేనేజర్ కి ఆయన ఇచ్చిన ఇన్స్ట్రక్షన్ ప్రకారం డిపో మేనేజర్, డ్రైవర్, కండక్టర్లకు ఏ విధంగా ఈ పోస్ట్ మిషన్ ను ఆపరేట్ చేయాలో స్వయంగా సిస్టం సూపర్వైజర్ ని మరియు నేషనల్ మజ్దూర్ యూనియన్ కార్యదర్శి ముస్తాక్ అహ్మద్, ఈ యు కార్యదర్శి ఎం ఎస్ వసూలు మరియు డ్రైవర్ సామేలు, కండక్టర్ బజారప్ప లతో ఎలా ఆపరేట్ చేసి మహిళలకు 0 టికెట్లు ఎలా ఇవ్వాలో నేర్పించారు. ఈ కార్యక్రమం ఆగస్టు 4,5,6 తేదీలలో జరుగుతుందని తెలిపారు. తదుపరి ప్రభుత్వం నుంచి ఏ విధమైన ఇన్స్ట్రక్షన్స్ వస్తే అలా నడుచుకోవాలని మహిళలకు ఇబ్బంది కలగకుండా బస్సుల సంఖ్యను కూడా పెంచుతున్నామని ఈ సందర్భంగా డిపో మేనేజర్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి ఆర్టీసీ బస్టాండ్ లో పూర్తిగా డెవలప్మెంట్ చేయుటకు కృషి చేశారని తెలిపారు. అదేవిధంగా మన డిపోకు కొత్త బస్సులు రావడానికికానీ, అదే కాకుండా మరికొన్ని పల్లె వెలుగు బస్సులు తెప్పించుటకు ఆయన పూర్తిగా కృషి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్, ఆర్టీసీ సిబ్బంది ఎమ్మెల్యే బి వి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న నిషేధిత భూమి సమస్యను పరిష్కారం చేసిన జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

### జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన ఆదోని మండలం చిన్న గోనే హాల్ చెందిన ఎల్. విశ్వనాథరెడ్డి



కర్నూలు, ఆగస్టు 04 (శ్రీచక్ర): దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న నిషేధిత భూమి సమస్యను జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పరిష్కరించారు..ఆదోని మండలం చిన్న గోనేహాల్ కు చెందిన ఎల్. విశ్వనాథరెడ్డి కి సంతేకోడ్లూరు గ్రామ పరిధిలోని 435-ం సర్వే నంబర్ లో 1.66 ఎకరాల భూమి ఉంది..ఇతడు తన అవసరాల కోసం 2015 లో తన భూమిని వేరే వారికి విక్రయించారు..భూమిని కొన్నవారు 2018 లో లోన్ కోసం బ్యాంక్ కు వెళ్లగా, ఈ భూమి నిషేధిత జాబితాలో ఉందని తెలపడంతో భూమి కొన్న వారు విశ్వనాథ్ రెడ్డితో గొడవకు దిగడంతో, భూమి కొన్న వారికి విశ్వనాథ రెడ్డి డబ్బులు తిరిగి చెల్లించాడు. 435-ం సర్వే నంబర్ లో విశ్వనాథరెడ్డి భూమి 1.66 ఎకరాలతో పాటు 0.81 ఎకరాల వాగు పోరంబోకు భూమి కలిసి ఉండడంతో రెండూ కలిపి, మొత్తం 2.47 ఎకరాలను 2016 సంవత్సరం లో 22 ఏ కింద నోటిఫై చేశారు.. 2018 నుండి విశ్వనాథ రెడ్డి తన భూమిని నిషేధిత భూముల జాబితా నుండి తొలగించాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నాడు..చివరకు పిజిఆర్ఎస్ లో ఈ సమస్య జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారి దృష్టికి రాగా, కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపించి, విశ్వనాథ రెడ్డి భూమిని నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించి, డీ నోటిఫై చేశారు..సోమవారం విశ్వనాథ రెడ్డి జిల్లా కలెక్టర్ గారిని కలిసి కృతజ్ఞతలు చెప్తూ, ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న తన సమస్యను జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా గారుపరిష్కారం చేశారని, వారిని తన ఇంటికి భోజనానికి రావాలని ఆహ్వానించడం విశేషం.

# కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే కోట్ల





డోన్, ఆగస్టు 4 (శ్రీచక్ర): బేతంచర్ల పట్టణానికి సమీపంలోని గొర్లగుట్ట గ్రామంలో ఉన్న కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాలలోకొందరువిద్యార్థులుఅనారోగ్యానికిగురయ్యారు.ఈనేపథ్యంలో ఘటనపై పూర్తి సమాచారం సేకరించేందుకు, విద్యార్థుల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయ సూర్యప్రకాష్‌రెడ్డి సోమవారం పాఠశాలను పరిశీలించారు. పరిశీలన సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులతో సంభాషిస్తూ, వారికి అవసరమైన బెడ్‌షీట్లు త్వరలో అందజేస్తామని ప్రకటించారు. అలాగే, డోనర్ల సహకారంతో అవసరమైన సెల్ఫుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. మండలాధికారులు తప్పనిసరి మండలం నందుగల అన్ని హాస్టలను వారానికి ఒకసారి అయినా తనిఖీ చేసి, సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు

# అర్హులకు ఇళ్ల పట్టాలు అందించాలి.. రాష్ట్ర మంత్రి టీజీ భరత్



కర్నూలు, ఆగస్టు 4(శ్రీచక్ర): కర్నూలు నియోజకవర్గంలో అర్హులందరికీ ఇళ్ల పట్టాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. సోమవారం నగరంలోని స్టేట్ గెస్ట్ హౌస్ లో ఆయన రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నగరంలో అర్హులకు ఇళ్ల పట్టాలు ఇళ్ల స్థలాల విషయంపై చర్చించారు. అమీర్ హైదర్ ఖాన్ నగర్, కారల్మార్క్స్ నగర్, బుధవారం పేట, జగన్నాథ గట్టుపై టిడ్కో ఇళ్లతోపాటు నగరంలోని వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలు ఇళ్ల పట్టాలు లేనిచో వారికి పట్టాలు ఇచ్చే విషయంపైతగినచర్యలుతీసుకోవాలనిఆయన అధికారులను ఆదేశించారు. కర్నూల్లో ఇళ్ల పట్టాల సమస్యలన్నీ పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ క్వార్టర్స్ గురించి ఆరా తీశారు ఖాళీగా ఉన్న వాటిని ఇతరులు ఆక్రమించకుండా తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి చెప్పారు డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, కర్నూల్ రూరల్ ఎమ్మార్వో రమేష్ బాబు, అర్బన్ ఎమ్మార్వో రవికుమార్, కల్లూరు ఎమ్మార్వో ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

# ఆరాధన ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ భార్గవి

మంత్రాలయం, ఆగస్టు 4,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి 354 వ సప్త ఆరాధన మహోత్సవాల ఏర్పాట్లను ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి సోమవారం సాయంత్రం పరిశీలించారు. ఉత్సవ వాలకు రానున్న భక్తుల రద్దీ దృష్యా తుంగభద్ర నది తీరంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను, శ్రీ మఠం ఆవరణంలో పెరిగే భక్తుల రద్దీ గురించి సీఐ రామాంజులు, ఎస్సై శివాంజల్, మాధవరం ఎస్సై విజయ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. కట్టు దిట్టమైన భద్రత మధ్య శ్రీ రాఘవేంద్ర స్వామి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. అంతకు ముందు డీఎస్పీ భార్గవి శ్రీ మంచాలమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.



# ప్రతిష్ఠాత్మక అమెరికా ఐవీఎల్పీ కార్యక్రమానికి ఏకైక భారత ప్రతినిధిగా బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ వినూప రెడ్డి ఎంపిక హర్షం వ్యక్తం చేసిన మాజీ ఎంపీ టీజీ వెంకటేష్





కర్నూలు, ఆగస్టు 4(శ్రీచక్ర): అమెరికాలో జరుగుతున్న కార్యక్రమంలో భారతదేశం నుంచి డాక్టర్ వినూష రెడ్డిని ఎంపిక చేయడం, ప్రజాస్వామ్యలో మహిళలకు అవకాశం ఇవ్వడం మంచి పరిణామం అని మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ అన్నారు. సోమవారం కర్నూలులోని పరిణయ హాల్లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ పరంగా చట్టసభల్లో మహిళలకు అవకాశం ఇచ్చిన ఘనత బీజేపీ పార్టీది తెలిపారు. అమెరికాలో ప్రజాస్వామ్యం తక్కువగా ఉంటుంది, ఇక్కడ ప్రజాస్వామ్యం గురించి వారికి తెలిసే విధంగా మాట్లాడాలన్నారు. మన దేశంలో ప్రజాస్వామ్యం ఎంతో గొప్పగా ఉంటుంది. మిగతా దేశాల్లో ప్రజాస్వామ్యం ఉండదన్నారు. అక్టోబర్ 2నుంచి జిల్లాలోని దేవాలయాలు సందర్శిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి విధంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తాం. గత ప్రభుత్వ హయాంలో దేవాలయాలు విధ్వంసం జరిగాయి. ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టారు. చంద్రబాబు పాలన బాగుంది. బీజేపీ రాయలసీమ డిక్లరేషన్ ను మళ్ళీ తెరమీదకు తెస్తాం. గత ప్రభుత్వంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది. ఈ ప్రభుత్వానికి కొంచం సమయం ఇవ్వాలన్నారు. రాజకీయాలలో, సమాజంలో మహిళల పాత్రపై అమెరికాలో నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ విజిటర్ లీడర్ షిప్ పెరోగ్రాముకు(వూప్) భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ అధికార ప్రతినిధి డాక్టర్ బి. వినూనె రెడ్డిని భారత ప్రతినిధిగా ఎంపిక చేసారని భారతీయ జనతా పార్టీ ప్రకటిస్తున్నది.అమెరికా డిపార్టుమెంటు అఫ్ స్టేట్ నిర్వహిస్తున్న ఐవిఎల్పీ కార్యక్రమం భావి ప్రపంచ నాయకుల మధ్య పరస్పరం అవగాహనకు భావజాల మార్పిడికి ప్రధాన వేదికగా నిలుస్తున్నది. ఈ సంవత్సరం నిర్వహిస్తున్న భహుళ ప్రాంతీయ సమావేశానికి ప్రపంచ వ్యాప్తంగా ఎంపిక చేయబడ్డ 20 మంది విశిష్ట మహిళా నాయకురాల్లలో ఏకైక భారత ప్రతినిధి డాక్టర్ బి. వినూష రెడ్డి, ఈ కార్యక్రమంలో జపాన్, జర్మనీ, పోలాండ్, అర్జింటినా, ఉక్యన్, బల్గేరియ, సింగపూర్, లెబనాన్, ఇరాక్, సౌత్ కొరియా, సౌత్ ఆఫ్రికా మరియు తైవాన్ దేశాల ప్రతినిధులు పాల్గొనుచున్నారు. ఈ మూడు వారాల కార్యక్రమం ఆగష్టు నెల 11వ తేది నుండి 30వ తేది మధ్య నిర్వహించబడును. ఈ వీఎల్పీ పూర్వ ప్రతినిధుల సమూహములో భారత దేశపు ప్రముఖ నాయకులలో ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోది, పూర్వ ప్రధానులు మోరార్జీ దేశాయ్. అటల్ బిహారి వాజ్ పాయ్, ఇందిరా గాంధీ విశిష్ట వ్యక్తులు, వివిధ ఇతర దేశాధినేతలు ఒ నోబెల్ ప్రైజ్ గ్రహీతలు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రములో అమెరికాలోని చట్ట సభల సభ్యులు విధాన పరమైన సంస్థలు, మేధో వర్గం, విశ్వవిద్యాలయాలు, పౌర సమాజ సంస్థలలో విలువైన సమాచార మరియు పాలనకు సంబంధించిన, సమాచార మార్పిడికి వీలు కల్పిస్తున్నది. ప్రస్తుత ప్రధాన మంత్రి నరేంద్ర మోది నాయకత్వంలో మహిళల అభివృద్ధికి అన్ని రంగాల్లో పెద్ద పీట వేస్తున్న తరుణంలో ఈమె ఎంపిక జరిగినది. చట్ట సభలలో మహిళలకు 33% రిజర్వేషన్ వంటి గొప్ప కార్యక్రమాల ద్వారా రాజకీయాలలో, ప్రభుత్వంలో మహిళల భాగ్యస్వామ్యం పెరగడానికి మోదీ ప్రభుత్వం సంస్కరణలు తెచ్చింది. డాక్టర్ బి. వినూప రెడ్డి మాట్లాడుతూ ఈ అంతర్జాతీయ కార్యక్రమానికి ఎంపిక కావడం వినమ్రతాపూర్వకంగా గొప్ప అవకాశంగా భావిస్తున్నాను.గొప్ప ధార్శనికుడైన నరేంద్ర మోది నాయకత్వంలో, ప్రభుత్వంలో అన్ని రంగాల్లో మహిళల భాగ్యస్వామ్యం పెరగడానికి ఇస్తున్న ప్రోత్సహాన్ని ఇది ప్రతిబింబిస్తున్నది. నేను పార్టీలో చేరిన నాటి నుండి గుర్తింపునిచ్చి, ప్రతి విషయములో మార్గ నిర్దేశనం చేసి అనేక అవకాశాలను కల్పించిన భారతీయ జనతా పార్టీకి, కేంద్ర, రాష్ట్ర ఒ జిల్లా నాయకత్వంకు కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను. ఈ ప్రోత్సాహమే ఈ అంతర్జాతీయ కార్యక్రమములో పాల్గొనే అవకాశాన్ని కల్పించినది. ఇది కేవలం వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదు. బీజేపీ ఏవిధంగా కొత్త వారికి అవకాశాలు కల్పిస్తుంది. ప్రత్యేకించి అంతర్జాతీయ సమావేశాలలో మహిళా నాయకురాల్లు పాల్గొని మన భారతీయ విలువలను పెంపొందించడానికి ఎలా కృషి చేస్తుందో దానికి ఇది ఒక నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, బీజేపీ నాయకులు పురుషోత్తం రెడ్డి, మధురి, మాలతి, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం

### 22వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం ఏడాదిలో చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించిన మంత్రి టి.జి భరత్

కర్నూలు, ఆగస్టు 4(శ్రీచక్ర): ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని 22వ వార్డు అరోరా నగర్‌లో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. ఏ ఏ పథకాలు అందాయని అడిగి వివరాలు తెలుసుకున్నారు. తల్లికి వందనం డబ్బులు తల్లుల అకౌంట్లో జమ చేశామని, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. అర్హులందరికీ పింఛన్లు 1వ తేదీనే అందిస్తున్నామన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజల కోసం అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేస్తామని చెప్పారు.



తమ ప్రభుత్వంలో జరుగుతున్న మంచి పనుల వల్ల ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని మంత్రి అన్నారు. తమ ప్రభుత్వం మరో రెండు దశాబ్దాల పాటు ఇలాగే కొనసాగితే రాష్ట్రం అభివృద్ధిలో ముందుంటుందన్నారు.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
మంగళవారం ఆగష్టు 05 2025

# నూరు శాతం బూత్ కమిటీలు పూర్తి చేయాలి:జిల్లా బిజెపి ప్రధాని కార్యదర్శి సెలాది



కాజులూరు, ఆగస్టు 3 (శ్రీచక్ర)డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లాలో బూత్ లెవెల్ కమిటీలు నూరు శాతం పూర్తి చేయాలని కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు ఆపార్టీ శ్రేణులను కోరారు. ఈ మేరకు సోమవారం భారతీయ జనతా పార్టీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, పిలుపుమేరకు మండపేట నియోజకవర్గం నాలుగురు మండల అధ్యక్షులతో మండపేటలో సమాసం ఏర్పాటు చేయగా, కార్యక్రమాలు వివరాలు గురించి వీరబాబు మాట్లాడారు అన్ని పోలింగ్ బూత్లోను 100% కమిటీలు పూర్తి అవ్వాలని సూచించారు, అలాగే వచ్చే ఆగస్టు 15, స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా,, అన్ని మండలాల్లో 10, 11, 12,13, తారీకుల్లో జిల్లా లో ప్రతీ ఇంటి పైనా జాతీయ జెండా ఎగురవేయాలనే, అవగాహన కల్పిస్తూ, తిరంగా ర్యాలీలు చేయాలని సూచించారు. ఆగస్టు 14 వ తారీఖున అడ్డగోలుగా కాంగ్రెస్ దేశాన్ని విడగొట్టి భారత రాజ్యాంగాన్ని ప్రజల ప్రతిష్టను దెబ్బతీయడమే కాకుండా ఇప్పటివరకు కూడా ఇబ్బందులు ఎదుర్కొనేలా చేసిన ఆనాటి చీకటి రోజుని గుర్తు చేస్తూ కాగడాలతో ర్యాలీ నిర్వహించాలని, ఆగస్టు 15వ తారీఖున అన్ని మండల పార్టీ కార్యాలయాల దగ్గర జాతీయ జెండాలు ఎక్కువమంది కార్యకర్తలతో ఎగరవేసి జెండా పండుగ ఘనంగా నిర్వహించాలని మండల అధ్యక్షులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండపేట టౌన్ అధ్యక్షులు పణి ప్రకాష్, రూరల్ అధ్యక్షులు పాలిక రమణ, రాయవరం మండల అధ్యక్షులు శాఖ దుర్గా శ్రీనివాస్, కపిలేశ్వరం మండల అధ్యక్షులు నామాల రాజు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అలాగే ఆగస్టు 15 సందర్భంగా, హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు వివరాలు మండల అధ్యక్షులకు తెలియజేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి, ముమ్మిడివరం, రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల ఇన్చార్జ్ వీరబాబు సమావేశమై సూచించారు.

# అంగవైకల్య పురోహితులకు ఎలక్ట్రికల్ త్రిచక్ర వాహనం పంపిణీ

## గణేష్ ప్రోద్బలం మంత్రి సుభాష్ ఆర్థిక సహాయంతో అందచేత భీమేశ్వరాలయ కార్య నిర్వహణ అధికారిణి చేతుల మీదుగా పంపిణీ



రామచంద్రపురం,ఆగస్టు,3శ్రీచక్ర).ద్రాక్షారామంసొసైటీఅధ్యక్షులు ముప్పన పల్లి గణేష్ ప్రోద్వాలం, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆర్థికసహకారంతో ద్రాక్షారామంశ్రీ మాణిక్యంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో అంగవైకల్యంతో ఉన్న పురోహితులు పెంద్యాల వెంకట సత్య సుబ్రహ్మణ్యంకి సుమారు 50, వేల రూపాయలు విలువగల ఎలక్ట్రికల్ త్రిచక్ర వాహనం అందజేశారు.ఈ మేరకు సేకరించిన ఎలక్ట్రికల్ త్రిచక్ర వాహనాన్ని శ్రీభీమేశ్వరస్వామివారిదేవాలయసహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారిణి అల్లు వెంకట దుర్గా భవాని చేతుల మీదగా అందజేశారు.. ఈకార్యక్రమంలోఆలయ అర్చకులు,పురోహితులు,సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.ఈసంర్భంగా వాహనం సమకూర్చడానికి కృషిచేసిన ఉప్పలపల్లిగణేష్ ఆర్థిక సహాయంతో వాహనాన్ని అందజేసిన మంత్రి శభాష్ కిబాధితుడువెంకటసత్యసుబ్రహ్మణ్యంసందర్భంగాకృతజ్ఞతలు తెలియజేశారు.

# తోటి వారికి సహాయపడటంలో తృప్తి ఉంటుంది: డాక్టర్ చప్పిడి



కాజులూరు, ఆగస్టు 3 (శ్రీచక్ర) తోటి వారికి సహాయపడటంలో తృప్తి ఉంటుందని ప్రతి ఒక్కరూ తోటి వారికి సహాయపడాలని బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫాస్ట్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు .స్థానిక పెద్దిరెడ్డి వారి వీధిలో సలోమి నిరుపేద కుటుంబానికి బియ్యము నిత్యవసర వస్తువులు పంపిణీ చేసారు. అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ రెయిన్బో ఆధ్వర్యంలో అలయన్స్ అలయన్స్ గవర్నర్ ఏరియా రిప్రెజెంటేటివ్ లక్ష్మి నాగేంద్ర అధ్యక్షతన జరిగినది. చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పి ఫోర్ కార్యక్రమాన్ని కూడా ముందుకు తీసుకెళుతూ ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావటానికి ప్రయత్నించాలని ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి కోరారు కార్యక్రమంలో మణి కార్యదర్శి రేవతి శేఖర్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# పదిలం. బెన్నబాబు కు “మదర్ థెరీస్సా బుక్ అఫ్ ఇండియా ప్రైడ్” పురస్కారం

అన్నవరం , ఆగష్టు 4 (శ్రీచక్ర) : కాకినాడ జిల్లా , ప్రత్తిపాడు నియోజకవర్గం , శంఖవరం మండలం , ఏ.అన్నవరం గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు పదిలం.బెన్నబాబు గతంలో 1993 వ సంవత్సరంలో కలకత్తా లో మదర్ థెరీస్సా ఆశ్రమం నందు మదర్ థెరీస్సా తో కలిసి కుష్టు వ్యాధిగ్రస్తులకు సేవ చేసిన సందర్భంగా 1993వ సంవత్సరం మే నెలలో మదర్ థెరీస్సా చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.అయితే ఈయన గత కొన్ని దశాబ్దాలుగా వైద్య రంగంలో అనేక సేవలు అందిస్తూ బేసిక్ మెడికల్ ప్రొవైడర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా మరియు రాష్ట్ర అనుభవ వైద్య సంఘాల సమాఖ్య(ఫెడరేషన్) రాష్ట్ర పోలిట్ బ్యూరో,రాష్ట్ర సమాచార,ప్రచార శాఖ కార్యదర్శి గా,రెడ్ క్రాస్ లైఫ్ మెంబర్ గా,సెయింట్ జాన్ ఆంబులెన్స్ లైఫ్ మెంబర్ గా,ఇంటర్నేషనల్ హూమన్ రైట్ అండ్ క్రైమ్ కంట్రోలు లైఫ్ మెంబర్ గా,నేషనల్ యాంటీ కరప్షన్ కమిషన్ లైఫ్ మెంబర్ గా ఉంటూ అన్నవరం పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలతో పాటుగా వివిధ సేవా కార్యక్రమాలు అందిస్తున్నందుకు గాను “79 వ స్వతంత్ర దినోత్సవం” మరియు సెప్టెంబర్ ఐదు “మదర్ థెరీస్సా వర్ధంతి” సందర్భంగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన వెల్ రెడ్ ఫౌండేషన్ సంస్థ వారు “మదర్ థెరీస్సా బుక్ అఫ్ ఇండియా ప్రైడ్” పురస్కారంను ప్రధానం చేశారు.ఈ అవార్డును సోమవారం ప్రతిపాడు సెయింట్ జోసెఫ్ ఆశ్రమం సుపరింటెండెంట్ సిస్టర్ రిన్సీ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.ఈ కార్యక్రమంలో సిస్టర్ మేరీ జాన్,సిస్టర్ రెజెస్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా “మదర్ థెరీస్సా బుక్ అఫ్ ఇండియా ప్రైడ్” అవార్డు గ్రహీత పదిలం.బెన్నబాబు మాట్లాడుతూ తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన



వెల్ రెడ్ ఫౌండేషన్ సంస్థ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ తనకు వచ్చిన ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు.

# ప్రజల ఆశీర్వాదాలతోనే ప్రజాసంక్షేమ పాలన

## అండ్రంగి గ్రామంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి సుభాష్







కాజులూరు, ఆగస్టు 3(శ్రీచక్ర)ప్రజల ఆశీర్వాద బలంతోనే కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెట్టింపు స్థాయిలో సంక్షేమ పాలన అందించారని, ఇక మీదట కూడా మరింత బాధ్యతతో రెట్టింపుగా సంక్షేమ పాలన కొనసాగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం రామచంద్రపురం నియోజవర్గం కాజులూరు మండలం అండ్రంగి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మంత్రి సుభాష్ తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఆయా చోట్ల ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఉత్సాహంగా, ప్రజల ఆశీర్వాద బలంతో ముందుకు కొనసాగుతుందని తెలిపారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందన్నారు. వైకాపా గత ఐదేళ్ల దందాలు, అరాచకాలు, మోసాలు, ఆక్రమణలతో ప్రభుత్వ సమయాన్ని వృథా చేసింది చాలక, కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. జగన్ రెడ్డి ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేసినా వారి ప్రయత్నాలు పలించవన్నారు. కూటమిని ఆదరించినందుకు ఏడాది పాలనలోనే ప్రజలకు మంచి చేశామన్నారు. రాష్ట్రంలో కూటమి పాలనలో, చంద్రబాబు నాయకత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిష్వంత్ రాయ్,(రిషి) నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు పలువురు కూటమి పార్టీ నాయకులు, ఆయా గ్రామాల అధ్యక్ష,కార్యదర్శులు, బూత్ క్లస్టర్ ఇంచార్జిలు, డీసీలు, అనుబంధ సంస్థల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నేడే ట్రాన్స్కో డి.ఈ.కార్యాలయం ముందు ధర్నా,







ఎమ్మిగనూరు,ఆగస్టు, 4 (శ్రీ చక్ర):- ఎమ్మిగనూరు పట్టణంలోని నిర్వహించే ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు ఏపీ ట్రాన్స్కో డి.ఈ. కార్యాలయం ముందు మహా ధర్నాను విజయవంతం చేయాలని ప్రజా సంఘాల నాయకులు, రైతు కూలీ సంఘం కార్యకర్తలకు తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతులకు ఉరితాడు వేసే విధంగా స్మార్ట్ మీటర్లను వెంటనే రద్దు చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున రైతులతో కలిసి పోరాడుతామని వారు హెచ్చరించారు. అదే విధంగా ప్రజలపై విద్యుత్ ఛార్జీలు భారీగా అధిక దోపిడిని ఆపాలని పిలుపునిచ్చారు.కార్మికులు, కర్షకులు,రైతులు, రైతు కూలీలు, కుల సంఘాలు అందరూ కలిసికట్టుగా పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వం చేపడుతున్న వ్యతిరేక కార్యక్రమాలను, రైతుల నుండి దోపిడీ చేస్తున్న కూటమి ప్రభుత్వంపై వ్యతిరేక కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రతి ఒక్క సామాన్య రైతులు కూడా ట్రాన్స్కో డి.ఈ. కార్యాలయం ముందు నేడే పెద్ద ఎత్తున మహాధర్నా నిర్వహించాలని ఉదయం 10 గంటలకు ప్రతి ఒక్క రైతు, రైతు కూలీలు హాజరుకావాలని కార్యాలయం ముందు చేపట్టే మహా ధర్నాను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# మద్యం మత్తులో భార్యపై భర్త దాడి









జీలుగుమిల్లి ఆగస్టు 4 ( శ్రీ చక్ర) ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని పిరాజవరంగ్రామంలోతెల్లంసింగరాజు అను వ్యక్తి మద్యం సేవించి భార్య (తెల్లం లక్ష్మి) పై గొడవపడి పుల్లల కత్తితో తలపై కొట్టగా రక్తపు గాయంతో స్థానిక పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయగా గాయపడిన తెల్లం లక్ష్మిని పోలీసు సిబ్బంది స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స చేసిన అనంతరం మెరుగైన వైద్యం కొరకు జంగారెడ్డిగూడెం గవర్నమెంట్ హాస్పటల్ కుఆటోలోతరలించారు.రోగులకుఅత్యవసర సేవలు కు108 వాహనంఅందుబాటులో లేకపోవడం స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

# రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ గడ్డే మాజీ సీఎం జగన్

## ఎమ్మిగనూరుకు రైల్వే లైన్ డిపిఆర్ ఆమోదమైంది, 200పైగా కోట్లతో బైపాస్ రోడ్డు కూడా ఆమోదం, ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి వెల్లడి,





ఎమ్మిగనూరు,ఆగస్టు, 4 (శ్రీ చక్ర):- 2008లో ఎమ్మిగనూరులో డ్రైనేజీ పనులకు ప్రభుత్వం రూ 36 కోట్లు విడుదల చేసినా నాటి ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి పనులు చేయించలేక పోయారని ఎమ్మెల్యే బిబి.విమర్శించారు. సోమవారం ఎమ్మెల్యే బీవీ.నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మిగనూరులో 2008లో ప్రారంభమైన (యుజీడి) అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల్లో జరిగిన అవినీతిపై విచారణ కమిషన్ వేయిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యాసంస్థలతో పాటు ఎమ్మిగనూరులోనూ ఈ ఏడాది ప్రవేశాలు తగ్గాయంటూ ఓ దినపత్రికలో అసత్య కథనాలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరులో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఈ ఏడాది అధికంగా విద్యార్థులు చేరారని ఎమ్మెల్యే వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్య వ్యవస్థను గాడిలో పెట్టారని గుర్తు చేశారు.గత వైకాపా ప్రభుత్వంలో నాడు-నేడు పేరుతో దోపిడికి గురైన విద్యావ్యవస్థను సరిచేసుకుంటూ వస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత-సుఖీభవ పది సెంట్లు ఉన్నవారు అర్హులని, ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 38,318 మంది రైతులకు 26 కోట్లు వారి అకౌంట్లో మొదటి విడత నగదు జమ అయిందని తెలిపారు. ఇవన్నీ జరిగిన మంచిని చెడుగా చూపడం మంచి పద్ధతి కాదని దీన్ని ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. కేంద్రం ఇచ్చే కిసాన్ నిధులతో కలిసి ఏటా రైతులకు రూ.20 వేలు ఇస్తామని ఎన్నికల్లో స్పష్టంగా చెప్పామని వెల్లడించారు. 2014లో తాను గెలిచాక 95 శాతం డ్రైనేజీ పనులు పూర్తిచేశామని వెల్లడించారు. 2019 ఎన్నళి9:40 ఖఓ, 8/4/2025ి +91 97038 60909: ఎన్నికల్లో గెలిచిన కేశవరెడ్డి అవే పనులకు మళ్లీ రూ 26 కోట్లు కావాలని నాటి ఆర్థిక మంత్రి బుగ్గనని కోరినా రూపాయి కూడా విడుదల చేయలేదని గుర్తు చేశారు. తమ హయాంలో డ్రైనేజీ పనులు పూర్తిచేశామని ఇప్పుడు వైసీపీ నేతలు చెప్పడం దెయ్యాలను వేదాలు వల్లించినట్లు ఉందన్నారు.వైసీపీ ఇంచార్జ్ బుట్టా రేణుక వారి వర్గం ఆరోపణలు మేరకు కేశవరెడ్డిపై విచారణ కమిషన్ వేయించడంతో పాటు డ్రైనేజీ పనులు కూడా చేపడతాం అని తెలిపారు. మద్యం కుంభకోణంలో అందరి వేళ్లూ తాడేపల్లి ప్యాలెస్ వైపే చూపిస్తున్నాయని పక్కాగా సాక్ష్యాధారాలు సేకరించి ప్రభుత్వం సరైన సమయంలో చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మద్యం స్కామ్లో ఎవరూ తప్పించుకోలేరని పేర్కొన్నారు. అలాగే నా తండ్రి మాజీ మంత్రి బివి మోహన్ రెడ్డి కళ.. ఎమ్మిగనూరు రైల్వే లైన్ డిపిఆర్ ఆమోదం అయిందని తెలిపారు. అలాగే ఆర్డీఎస్ ప్రాజెక్టును పున ప్రారంభించడం జరుగుతుందని, ఎమ్మిగనూరుకు 200 కోట్లతో బైపాస్ రోడ్డు కూడా ఆమోదం అయినట్లేనని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ కౌన్సిలర్లు, మండల కన్వీనర్లు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## గోదావరి పుష్కరాలకు ప్రతిష్టమైన ఏర్పాట్లు: రామచంద్రపురం ఆర్డీవో అఖిల



రామచంద్రపురం , ఆగస్టు 4 (శ్రీచక్ర)2027 సంవత్సరం జూలై మాసంలో ప్రారంభం కాను న్న గోదావరి పుష్కరాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు భక్తుల సౌకర్యార్థం పటిష్టమైన ఏర్పాట్లు గావించాలని రెవెన్యూ డివిజనల్ అధికారిణి దేవరకొండ అఖిల డివిజన్ స్థాయి అధికా రులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం నందు ఆర్డీవో అధ్యక్షతన డివిజన్ స్థాయి మండల స్థాయి అధికారు లతో పుష్కరాలు నిర్వహణ ముందస్తు ఏర్పా ట్లపై ఆమె సమీక్షించారు ఈ సంద ర్భంగా ఆమె మాట్లా డుతూ డివిజన్ పరిధిలోని గోదా వరి నది వెంబడి ఉన్న స్నాన ఘట్టాలు అభివృద్ధికి అంచనాలు రూపొందించి సమర్పించాలని పంచాయ తీరాజ్ జల వనరుల ఇంజ నీర్లు ఆదేశించారు. అదేవి ధంగా స్నాన ఘట్టాలకు వెళ్లే అప్రోచ్ రోడ్లను అభివృద్ధి పరచాలని ఆ దిశగా అంచనాలను రూపకల్పన చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు నిర్దేశిత కాలవ్యవధి లో అంచనాలను రూపొం దిస్తూ బడ్జెట్ మంజూరు కై సమర్పించాలని ఆదేశిం చారు. శాఖల వారీగా గోదావరి పుష్కరాల నిర్వహణ సంబంధించి చేపట్టాల్సిన పనులపై ఆమె డివిజన్ అధికారులతో క్షుణ్ణంగా చర్చించి తగు ఆదేశాలు జారీ చేశారు వివిధ శాఖల వారీగా చేపట్టాల్సిన పనులపై ఎస్ఎస్ఆర్ ధరల ప్రకారం అంచనాలు రూపకల్పన చేయాలని సూచించారు ఈ సమావేశంలో ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్,ఇరిగేషన్ ఇంజనీర్లు, ఫైర్ డిపార్టుమెంట్ , ఫిషరీస్ డిపార్టుమెంటు, ఏపీ ఈ పి డీఈసీఎల్ డివిజన్ స్థాయి ఇంజనీర్లు అధికారులు మండల తహసిల్దార్లు , ఎంపిడిఓ లు తదితరులు పాల్గొన్నారు.

## అమర రాజా పరిశ్రమలను సందర్శించిన హర్యానా మాజీ ఉప ముఖ్యమంత్రి




తిరుపతి,ఆగస్టు 04(శ్రీచక్ర):హర్యానా రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి దూష్యంత్ సింగ్ చౌటాలా,అమర రాజా గ్రూప్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ గల్లా జయదేవ్,అమర రాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ లిమిటెడ్ చీఫ్ ఆపరేషనల్ ఆఫీసర్ సి నరసింహులు నాయుడుతో కలిసి ఈ రోజు తిరుపతి మరియు చిత్తూరు ప్రాంతాల్లో ఉన్న అమర రాజా గ్రూప్ పరిశ్రమలను సందర్శించారు.తన పర్యటనలో భాగంగా,ఆయన పరిశ్రమల పరిసరాలలో నిర్వహించిన పచ్చదనం అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా దూష్యంత్ సింగ్ చౌటాలా మాట్లాడుతూ..“అమర రాజా గ్రూప్ భారతదేశ వ్యాపార మేధస్సు మరియు సాంకేతిక ఆవిష్కరణలకు ప్రతీక. పర్యావరణ పరిరక్షణ,నాణ్యత ప్రమాణాలు,సమాజ అభివృద్ధి వంటి అంశాల్లో వారు చూపుతున్న నిబద్ధత ప్రశంసనీయమైనది.ఇటువంటి సంస్థలను సందర్శించడం గర్వకారణంగా ఉంది.” అని అన్నారు.అనంతరం దూష్యంత్ సింగ్ చౌటాలా కాణిపాకంలోని ప్రముఖ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయం ను సందర్శించారు. స్వామివారి దర్శనానంతరం ఆలయ సిబ్బంది వారికి వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## పుష్కరిణి భూమిపూజ,చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం

### ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

నాగలాపురం,ఆగస్టు 04(శ్రీచక్ర):తిరుపతి జిల్లా,నాగలాపురం మండలం సురుటపల్లి లోని శ్రీ సర్వమంగళ దేవి సమేత శ్రీపల్లికొండేశ్వరాలయ ఆవరణలో పుష్కరణి నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే కోనేటి అదిమూలం ,దాతలు భూమిపూజ చేశారు.ఉదయం ఆలయ అర్చకులు,కంచి కామకోటి మఠం అర్చక స్వాముల బృందం ఆధ్వర్యంలో సంప్రదాయ బద్దంగా పూజలు నిర్వహించి పుష్కరిణి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయంలో కోనేరు నిర్మాణానికి భూమి పూజ చేసి మరో చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు.పుష్కరిణి (కోనేరు)నిర్మాణానికి భూమిపూజ చేసే మహద్భాగ్యం తనకు కలగడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు.సత్యవేడు నియోజ కవర్గానికి రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేస్తున్న తనకు ఎన్ని అవాంతరాలు ఎదురైనా శ్రీ పల్లి కొండేశ్వర స్వామి కృప తనపై ఉండడం వల్లే ధైర్యంగా ప్రజా సేవ చేస్తూ ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే భావోద్వేగానికి లోనయ్యారు.ఈ ఆలయం మరింత అభివృద్ధి చెందాలని ఇందుకోసం తనవంతు కృషి ఎల్లపుడూ చేస్తూ ఉంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ లత, ప్రధాన అర్చకులు కార్తికేయ గురుక్కల్,కంచి కామకోటి మఠం అర్చకుల బృందం,భక్తులు పాల్గొన్నారు.



# స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దండి





జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి. గౌరీ శంకర్రావు పిలుపు.తిరుపతి,ఆగస్టు 04(శ్రీచక్ర): జిల్లా ముఖ్య కమిషనర్,జిల్లా విద్యాశాఖాధికారి కె వి ఎం కుమార్ ఆదేశాల మేరకు తిరుచానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో కెపాసిటీ బిల్డింగ్ వర్క్ షాప్ విధి విధానాలపై ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా 37 మంది స్కౌట్ మాస్టర్లు,23 మంది గైడ్ కెప్టెన్లు, హాజరయ్యారు.ఈ శిక్షణా కార్యక్రమంలో హిస్టరీ ఆఫ్ స్కౌటింగ్,అడ్వాన్స్మెంట్ స్కీమ్స్, పేట్రియాటిజం లీడర్షిప్ క్వాలిటీస్, యూనిట్ నిర్వహణ,రికార్డ్స్,రిజిస్టర్స్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి. గౌరీ శంకర్రావు హాజరై స్కౌట్ అండ్ గైడ్స్ సంస్థను ముందుకు తీసుకెళ్లడానికి సమగ్ర శిక్ష ద్వారా పూర్తి సహాయ సహకారాలు, నిధులు సమకూర్చడానికి ఎల్లప్పుడూ తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఇటీవల బేసిక్ స్కౌట్ మాస్టర్,గైడ్ కెప్టెన్ శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు.శిక్షణా కార్యక్రమంలో జిల్లా ట్రైనింగ్ కమిషనర్ జి.వెంకటేశ్వర్లు,జిల్లా ఇంచార్జి కార్యదర్శి జి.విజయకుమార్, ఎం.జయరామ,స్కౌట్స్ మాస్టర్లు పి.మునిరత్నం,ఇ.వెంకటేశులు,సహాయ రాష్ట్ర కార్యనిర్వాహక కమిషనర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత ఉచిత విద్యుత్ పై నేతన్నల హర్షం





నాగలాపురం,ఆగస్టు 04(శ్రీచక్ర): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన హామీ అమలు చేసింది.వీరికి ఉచిత విద్యుత్ ప్రకటిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్ దేవాంగ అభ్యుదయ సేవా సంఘం నాగలాపురం మండల ఇంచార్జ్ పృధ్వి నాగరాజు,పద్మశాలి సంక్షేమ సంఘం మహిళా ప్రతినిధి సామల రేవతమ్మ,చేనేతలు సంతోషం వ్యక్తం చేశారు.చేనేతలకు 200 యూనిట్లు,మరమగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్తుకు ఆనందం ప్రకటించారు.ఈ సందర్భంగా దేవాంగ చేనేత నాయకుడు గుత్తి త్యాగరాజు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో 1472చేనేత కుటుంబాలు,884పవర్ లూం కుటుంబాలు,చిత్తూరు జిల్లాలో 191చేనేత కుటుంబాలు, 948పవర్ లూం కుటుంబాలు ఈ ఉచిత విద్యుత్ ద్వారా లబ్ది పొందుతారని అన్నారు.చేనేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు,భారత ప్రధాని నరేంద్ర మోదికి కృతజ్ఞతలు తెలిపారు.24000/- రూపాయలు కొనసాగించాలని ఆశించారు.పట్టు సబ్సిడీ పథకాన్ని మరలా తీసుకురావాలని కోరారు.వెల్లూరు కు చెందిన నాగరాజు మాట్లాడుతూ తనకు ప్రస్తుతం 57 సంవత్సరాలని,తన చిన్ననాటి నుండి చేనేత వృత్తి పైనే ఆధారపడి జీవిస్తున్నామని,వ్యాపారస్థుల వద్ద పట్టు చీరలు నేసి కూలీ కోసం పనిచేస్తున్నామని అన్నారు.నీలి మునిలక్ష్మి,బొజ్జ మురళీ,బత్తల తిరుమలయ్య,గణేష్ అర్ముగం,సామల మునిరాజా,పృథ్వి దొరబాబు, తదితరులు హర్షం తెలిపారు.

# విశాఖకు మరో ఐదు ఐటీ కంపెనీలు

విశాఖపట్టణం, ఆగస్టు 4, ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు మరో ఐదు ఐటీ కంపెనీలు ముందుకు వచ్చాయి. ఈ నేపథ్యంలో విశాఖపట్నంలో ప్రభుత్వం వీటికి భూములు కేటాయించింది. ఐదు కంపెనీలు కలిపి రూ.19 వేలకు పైచిలుకు పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ పెట్టుబడుల ద్వారా సుమారుగా 50 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయని అధికారులు చెప్తున్నారు. ఐదు ఐటీ సంస్థలు కూడా విశాఖ కేంద్రంగా పెట్టుబడులు పెడుతున్నాయి. మరోవైపు ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో ఐదు ఐటీ కంపెనీలు రానున్నాయి. ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఏపీ ఆర్థిక రాజధాని విశాఖపట్నంలో టీసీఎస్, కాగ్నిజెంట్ క్యాంపస్‌లు ఏర్పాటు చేయనున్నాయి. తాజాగా మరో ఐదు ఐటీ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ ఐదు కంపెనీలు కూడా విశాఖపట్నంలోనే పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపించగా.. తాజాగా వీటికి ఏపీ ప్రభుత్వం భూములు కేటాయించింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రమోషన్స్ బోర్డు లో తీసుకున్న నిర్ణయం మేరకు ఐదు ఐటీ కంపెనీలకు భూములు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖపట్నంలో ఈ ఐదు కంపెనీలు కలిపి రూ.19,223 కోట్లు పెట్టుబడులు పెట్టనుండగా.. సుమారుగా 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కలగనున్నట్లు అధికారులు చెప్తున్నారు.సిఫీ ఇన్ఫినిటీ స్పేషెస్ లిమిటెడ్ అనే సంస్థ విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. రూ.15,226 కోట్లతో ఈ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఈ నేపథ్యంలో పరదేశీపాలెంలో సిఫీ సంస్థకు ఎకరా 50 లక్షల రూపాయల చొప్పున 25 ఎకరాలు కేటాయించారు. అలాగే మధురవాడ ఐటీ సెజ్‌లో ఎకరా కోటి రూపాయల చొప్పున 3.6 ఎకరాలు కేటాయించారు. ఈ పెట్టుబడుల ద్వారా 600 మందికి ఉపాధి దక్కనుంది. ఇక సత్వ డెవలపర్స్ అనే సంస్థ విశాఖలో రూ.1500 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. ఈ నేపథ్యంలో మధురవాడలో ఎకరా కోటిన్నర చొప్పున 30 ఎకరాలు కేటాయించారు. సత్వ పెట్టుబడులతో సుమారుగా 25 వేల మందికి ఉ పాధి అవకాశాలు లభించనున్నాయి.ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ వేయి కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఈ నేపథ్యంలో విశాఖపట్నం ఐటీ సెజ్‌లో ఎకరా 99 పైసల చొప్పున 10.29 ఎకరాల భూమిని కేటాయించారు. ఈ పెట్టుబడులతో పదివేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.పేనమ్ పీపుల్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకు మధురవాడలోని హిల్-2లో 45 సెంట్లు, రుషికొండ ఐటీ పార్క్‌లో 4 ఎకరాలు మొత్తంగా ఎకరా రూ.4.05 కోట్లతో 4.45 ఎకరాలు కేటాయించారు.పేనమ్ పీపుల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.207.5 కోట్ల పెట్టుబడి పెడుతోంది. దీనిద్వారా 2,500 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. ఇక బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు ఎండాడ వద్ద ఎకరా రూ.1.5 కోట్ల ధరతో 10 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. బీవీఎం ఎనర్జీ సంస్థ రూ.1,250 కోట్ల పెట్టుబడితో 15000 మందికి ఉ పాధి అవకాశాలు కల్పించనుంది.

# బెజవాడలో మల్టీలెవల్ పార్కింగ్

విజయవాడ, ఆగస్టు 4, విజయవాడ శివారు యనమలకుదురులో రూ.30 కోట్లతో అత్యాధునిక మల్టీ లెవెల్ పార్కింగ్ భవనం సిద్ధమైంది. రామలింగేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఒకేసారి 500 కార్లు, 2000 బైక్‌లు నిలిపేలా దీనిని నిర్మించారు. దాత సంగా నరసింహారావు రూ.70 కోట్లతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నారు. భక్తుల కోసం అన్నదాన భవనం, 50 గదుల కాటేజీ కూడా ఏర్పాటు చేస్తున్నారు. త్వరలోనే ఈ పార్కింగ్ భవనం అందుబాటులోకి రానుంది.విజయవాడలో తొలి మల్టీ లెవల్ సిద్ధమైంది. నగర శివారులో యనమలకుదురు దగ్గర దేవాదాయ శాఖకు చెందిన రామలింగేశ్వరస్వామి ఆలయం దగ్గర ఈ పార్కింగ్ భవనం ఏర్పాటు చేశారు. ఎకరా స్థలంలో రూ.30 కోట్లతో 3 అంతస్తుల్లో దాత సహకారంతో ఈ భవనాన్ని నిర్మించారు. ఈ పార్కింగ్ ఏరియాలో ఒకేసారి 500 కార్లు, 2 వేల బైక్‌లు నిలిపే అవకాశం ఉంది. యనమలకుదురులోని రామలింగేశ్వరస్వామి ఆలయానికి భక్తులు ఏటా ఎక్కువ సంఖ్యలో వస్తున్నారు. ఆలయానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నిర్మించారు.. రాబోయే 50 ఏళ్ల అవసరాలకు తగిన విధంగా ఏర్పాట్లు చేశారు.భక్తుల వాహనాల పార్కింగ్ కోసం ఈ మల్టీ లెవెల్ భవనం ఉపయోగపడుతుంది. గ్రౌండ్ ఫ్లోర్‌లో కార్లు, ఫస్ట్ ఫ్లోర్‌లో బైక్‌లు పార్క్ చేసేందుకు స్థలం ఉంది. మిగిలిన ఫ్లోర్లలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. యనమలకుదురుకు చెందిన శివ భక్తుడైన సంగా నరసింహారావు ఈ ఆలయం కోసం ఎంతో సేవ చేశారు.

## టిడిపి పార్టీ కండువా కప్పుకున్న సిద్దవరం సర్పంచ్ ఇంగిలాల సుజాత...,

### వైసీపీ నాయకులు ఇంగిలాల.రామయ్య







కోట ఆగస్టు 4 (శ్రీ చక్ర): కోట మండలంలోని సిద్దవరం పంచాయతీ నందు సూపరి పరిపాలనలో తొలి అడుగు టిడిపి ప్రచారం కార్యక్రమంలో భాగంగా గూడూరు ఎమ్మెల్యే పాశం. సునీల్ కుమార్ సమక్షంలో సోమవారం సిద్దవరం సర్పంచ్ ఇంగిలాల.సుజాత భర్త,వైసిపి నాయకులు ఇంగిలాల. రామయ్య లను టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అంతేకాకుండా సిద్దవరంలో సుమారు 50 కుటుంబాలు టిడిపి పార్టీ కండువా వేసుకుని పార్టీలోకి రావడం జరిగింది.అంతేకాకుండా సిద్ధవరం సర్పంచ్ ఇంగిలాల.సుజాత భర్త వైసీపీ నాయకులు ఇంగిలాల. రామయ్యను గూడూరు ఎమ్మెల్యే పార్సెల్ సునీల్ కుమార్ అభినందించారు.అనంతరం సిద్ధవరంలో ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి సంక్షేమ పథకాలను వివరించారు.రానున్న రోజుల్లో టిడిపి పార్టీ బలోపేతనానికి కృషి చేయాలని ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ వైసీపీ నాయకులు రామయ్యకు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చిల్లకూరు దశరథ రామిరెడ్డి,నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి దువ్వూరు రామలింగారెడ్డి,షేక్ జలీల్ అహ్మద్,కోకర్ల మధు యాదవ్,పాదర్తి కోటేశ్వర్ రెడ్డి, బిజెపి నాయకులు దువ్వూరు, పనబాక కోటేశ్వరరావు,పిండి వెంకట కృష్ణయ్య కర్లపూడి రాంబాబు ఇంగిలాల రామ్మోహన్,చల్లా. సురేష్, భారీ సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు మహర్దశ

ఒంగోలు, ఆగస్టు 4, )ఏపీ ప్రభుత్వం మౌలిక వసతుల కల్పన మీద ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్రాన్ని లాజిస్టిక్ హబ్‌గా మార్చాలనే ఉద్దేశంతో రహదారులు, విమానాశ్రయాల అభివృద్ధి చేపడుతోంది. ఈ క్రమంలోనే పలుచోట్ల రహదారుల రూపురేఖలు మారుతున్నాయి. తాజాగా నెల్లూరు జిల్లాలోని రెండు ప్రధాన రోడ్లపై ప్రభుత్వం దృష్టి సారించింది. కందుకూరు, కావలి పరిధిలోని రెండు రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. కొన్ని చోట్ల కొత్తగా రోడ్లు నిర్మించనుండగా.. మరికొన్నిచోట్ల విస్తరించనున్నారు.ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత.. రాష్ట్రంలో రహదారుల రూపురేఖలు మారుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం సహకారంతో పలుచోట్ల జాతీయ రహదారుల నిర్మాణాలు, విస్తరణ పనులు చేపడుతున్నారు. అలాగే రాష్ట్ర రహదారుల అభివృద్ధిపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంత రహదారులను అభివృద్ధి? చేస్తున్న ప్రభుత్వం.. రాష్ట్ర రహదారుల అభివృద్ధిపైనా ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలలో పలు రహదారులకు మహర్దశ పట్టనుంది. నెల్లూరు జిల్లాలోని కావలి, కందుకూరు నియోజకవర్గాల పరిధిలో ఉండే రెండు రోడ్ల రూపురేఖలు మారిపోనున్నాయి. నేషనల్ హైవే నిర్మాణంలో భాగంగా కొన్ని గ్రామాల్లో బైపాస్‌లు ఏర్పాటు చేశారు. అలాంటి చోట్ల కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. అలాగే పట్టణాలలో రహదారులను వెడల్పు చేయనున్నారు.మరోవైపు జాతీయ రహదారి 167- బీని ప్రకాశం జిల్లాలోని సింగరాయకొండ నుంచి కడప జిల్లాలోని మైదుకూరు వరకూ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. కందుకూరు, వలేటివారిపాలెం, పామూరు, సీఎస్ పురం మండలాల మీదుగా ఈ జాతీయ రహదారి నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. మొత్తం 190 కిలోమీటర్ల మేరకు జాతీయ రహదారి నిర్మాణం జరగనుంది. ఈ పనులను నాలుగు ప్యాకేజీలుగా విభజించారు. అందులో భాగంగా మొదటి ప్యాకేజీ కింద ప్రకాశం జిల్లా సింగరాయకొండ నుంచి మాలకొండ వరకూ 45 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. కందుకూరు, బడేవారిపాలెం, వలేటివారిపాలెం, చుండి వంటి చోట్ల బైపాస్‌లు నిర్మించగా.. ఇటీవల ప్రధానమంత్రి మోదీ చేతుల మీదుగా ప్రారంభం కూడా అయ్యాయి.అయితే బైపాస్‌ల నిర్మాణం సమయంలో ఆయా గ్రామాల్లోని కొన్ని రోడ్లు దెబ్బతిన్నాయి. అలాగే కొన్నిచోట్ల విస్తరించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో దెబ్బ తిన్న చోట్ల కొత్త రహదారులు, పట్టణాలలో విస్తరణ పనులు చేపట్టనున్నారు. ఇందుకోసం జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ కూడా ప్రణాళికలు సిద్ధం చేసింది.అందులో భాగంగా కందుకూరులోని క్లబ్ రోడ్డు కూడలి నుంచి ఓవీరోడ్డు బైపాస్ వరకూ, పామూరు రహదారిలోని కల్లూరి కోటయ్య కాలనీ నుంచి చెర్లో పాలెం కూడలి వరకూ రహదారిని విస్తరించనున్నారు. అలాగే బడేవారిపాలెం, వలేటివారిపాలెంలో సీసీరోడ్లు, బీటీ రోడ్లు నిర్మించనున్నారు. మొత్తం 12 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం కోసం రూ.10 కోట్లు కేటాయించారు.

# స్పోర్ట్స్ న్యూస్

## చివరి టెస్టులో కెప్టెన్సీ అతనికే ఇవ్వాల్సింది.. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ వ్యాఖ్యలు..

భారత్-ఇంగ్లండ్ మధ్య ఐదు మ్యాచుల టెస్ట్ సిరీస్‌లో చివరి మ్యాచ్ లండన్‌లోని ఓవల్‌లో జరుగుతున్నది. ఈ మ్యాచ్ ప్రస్తుతం రసవత్తరంగా మారింది. విజయం కోసం ఐదోరోజు ఇంగ్లండ్ 35 పరుగులు చేయాల్సి ఉండగా.. భారత్ నాలుగు వికెట్లు తీస్తే విజయం దక్కుతుంది. టీమిండియా ఇంగ్లండ్‌కు 374 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించిన విషయం తెలిసిందే. నాలుగో రోజు ఆటముగిసే సరికి ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్ల నష్టానికి 339 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌కు రెగ్యులర్ కెప్టెన్ బెన్ స్టోక్స్ దూరమయ్యాడు.



అతని స్థానంలో ఓలీ పోప్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. అయితే, పోప్‌కు కాకుండా హ్యారీ బ్రూక్‌కు కెప్టెన్సీ అప్పగించాల్సిందని మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ అభిప్రాయం వ్యక్తం చేశాడు.హ్యారీ బ్రూక్ 98 బంతుల్లో 14 ఫోర్లు, రెండు సిక్సర్ల సహాయంతో 111 పరుగులు చేశాడు. జో రూట్‌తో కలిసి నాలుగో వికెట్‌కు 195 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేసి ఇంగ్లండ్‌ను విజయానికి చేరువ చేశాడు. బ్రూక్ 19 పరుగుల వద్ద ఉన్న సమయంలో అతని లైఫ్ వచ్చింది. సిరాజ్ క్యాచ్ పట్టి బౌండరీ రోప్‌ను తాకడంతో అవుట్ నుంచి తప్పించుకున్నాడు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న బ్రూక్ తన టెస్ట్ కెరీర్‌లో పదో సెంచరీని చేశాడు. స్టోక్స్ అందుబాటులో లేని సమయంలో కెప్టెన్‌గా హ్యారీ బ్రూక్‌కి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సిరీస్‌లో పోప్ ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. చివరి టెస్టులో 22, 27 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఈ సిరీస్‌లోని తొమ్మిది ఇన్నింగ్స్‌లలో 34 సగటుతో 306 పరుగులు చేశాడు. హ్యారీ బ్రూక్ సహజంగానే నాయకత్వ లక్షణాలున్నాయని.. స్టోక్స్ అందుబాటులో లేకపోతే అతనికే కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలని మాజీ కెప్టెన్ సూచించాడు.

## అందుకే ముగ్గురు పేసర్లతో బరిలోకి దిగాం: మోర్నీ మోర్కెల్

ఇంగ్లండ్‌తో ఆఖరి టెస్ట్‌లో టీమిండియా ముగ్గురు పేసర్లతోనే బరిలోకి దిగడంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నిర్ణయం టీమిండియాకు నష్టం చేసిందనే ఆరోపణలు వ్యక్తమయ్యాయి. బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై స్పిన్నర్లు ప్రభావం చూపలేకపోయారు. దాంతో పేసర్లు అదనపు భారాన్ని మోయలేకపోయారు. ఆకాష్ దీప్ పెయిన్ కిల్లర్ ఇంజెక్షన్లు తీసుకొని బౌలింగ్ చేశాడు. సిరాజ్ ఎక్కువ ఓవర్లు బౌలింగ్ చేయాల్సి వచ్చింది. నాలుగో రోజు ఆట అనంతరం ఈ విమర్శలకు టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ సమాధానమిచ్చాడు. ఎక్స్‌ట్రా బ్యాటర్ కోసమే ముగ్గురు పేసర్లతో బరిలోకి దిగామని స్పష్టం చేశాడు.'ప్రతీ మ్యాచ్‌కు ముందు తుది జట్టు ఎంపికపై చర్చ జరుగుతుంది. పిచ్ ఎలా ఉంటుందో అంచనా వేసి ఫైనల్ ఎలెవన్‌పై నిర్ణయం తీసుకుంటాం. ఆట సాగుతున్నా కొద్దీ పిచ్ రోజు రోజుకూ మారిపోతూనే ఉంటుంది. బౌలింగ్‌లో కంటే ఎక్స్‌ట్రా బ్యాటర్ ఉంటే బాగుంటుందని అనిపించింది. గత మ్యాచ్‌ల్లోనూ నాలుగో పేసర్ మరీ ఎక్కువ ఓవర్లు వేసిన సందర్భాలు లేవు. జడేజా, సుందర్ లాంగ్ స్పెల్స్ వేయగలరు. అందుకే నాలుగో పేసర్‌తో పాటు స్పెషలిస్ట్ స్పిన్నర్‌ను తీసుకోకుండా ఎక్స్‌ట్రా బ్యాటర్‌ను తీసుకున్నాం. ఏ నిర్ణయమైనా జట్టు కోసమే తీసుకుంటాం.'అని తమ నిర్ణయాన్ని సమర్థించుకున్నాడు. 50/1 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్.. మ్యాచ్ ఆగిపోయే సమయానికి 76.2 ఓవర్లలో 6 వికెట్లకు 339 పరుగులు చేసింది. హ్యారీ బ్రూక్(98 బంతుల్లో 14 ఫోర్లు, 2 సిక్సలతో 111), జోరూట్(152 బంతుల్లో 12 ఫోర్లతో 105) శతకాలతో సత్తా చాటగా... బెన్ డకెట్( 83 బంతుల్లో 6 ఫోర్లతో 54) హాఫ్ సెంచరీతో రాణించాడు. క్రీజులో జెమీ ఓవర్టన్(0 బ్యాటింగ్), జెమీ స్మిత్(2 బ్యాటింగ్) ఉన్నారు. భారత బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ మూడు వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఆకాష్ దీప్‌కు ఓ వికెట్ దక్కింది. ఇంగ్లండ్ విజయానికి 35 పరుగులు అవసరం కాగా.. భారత్‌కు నాలుగు వికెట్లు కావాలి.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 224 పరుగులు చేయగా.. ఇంగ్లండ్ 247 పరుగులకు ఆలౌటైంది. అనంతరం భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 396 పరుగుల భారీ స్కోర్ చేసి 374 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది.



## భారత్ ఓడిపోతే ఆ ఇద్దరే కారణం.. అశ్విన్ ఫైర్!

జట్టు విజయం సాధిస్తుందని అంచనాలు వేసినప్పటికీ టీమిండియా ఎదురుదెబ్బను ఎదుర్కొంటోంది. లండన్‌లోని ఓవల్ మైదానంలో 374 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు ఇంగ్లండ్ జట్టు తమ చివరి ఇన్నింగ్స్‌ను ప్రారంభించింది. ఈ మైదానంలో గతంలో చివరి ఇన్నింగ్స్‌లో విజయవంతంగా ఛేదించిన అత్యధిక స్కోరు కేవలం 265 పరుగులు మాత్రమే. దీంతో భారత జట్టు విజయం ఖాయమని అభిమానులు ఆశించారు. కానీ హ్యారీ బ్రూక్, జో రూట్ అద్భుతంగా బ్యాటింగ్ చేసి, 195 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పి పరిస్థితిని పూర్తిగా మార్చేశారు.హ్యారీ బ్రూక్, జో రూట్ ఇద్దరూ సెంచరీలు సాధించడం భారత జట్టుకు భారీ నష్టాన్ని కలిగించింది. దీనిపై స్పందించిన భారత వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మాట్లాడుతూ.. జో రూట్ క్రీజులో ఉన్నప్పుడు భారత జట్టు స్పిన్ బౌలింగ్‌ను సరిగా ఉపయోగించకపోవడమే ఈ ఎదురుదెబ్బకు ప్రధాన కారణమని ఆరోపించారు. భారత ఆటగాళ్లకు మ్యాచ్ గురించి అవగాహన సరిపోవడం లేదని అన్నారు. ఈ సిరీస్ స్పిన్నర్లను ఎక్కువగా ఉపయోగించలేదని.. దీని వల్లే మనం ఈ సిరీస్‌లో వెనుకబడి ఉన్నామన్నారు. ప్రస్తుతం ఇంగ్లండ్ ముందంజలో ఉందని స్పష్టం చేశారు.మైదానంలో మనం సరైన నిర్ణయాలు తీసుకోవాలని.. యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ భవిష్యత్తులో గొప్ప కెప్టెన్‌గా ఎదుగుతాడన్నారు. తప్పుల నుంచి నేర్చుకుంటాడని ఆశిస్తున్నానని.. ఐదో టెస్ట్‌లో ఇలాంటి పరిస్థితుల్లో స్పిన్నర్లను ఖచ్చితంగా ఉపయోగించి ఉండాలని సూచించారు. ఆ అవకాశాన్ని భారత్ కోల్పోయిందని తాను భావిస్తున్నానని తమ వ్యూహాత్మక లోపాన్ని ఎత్తి చూపారు.వాషింగ్టన్ సుందర్‌ను ముందే రంగంలోకి దించి ఉండాలి: అశ్విన్ సలహాఅశ్విన్ తన విమర్శలను కొనసాగిస్తూ.. "మీరు స్పిన్నర్‌ను ఉపయోగించకపోతే, వారు కేవలం డిఫెన్స్ కోసం మాత్రమే ఉంటారు, వికెట్లు తీసే అవకాశం వారికి లభించదు. హ్యారీ బ్రూక్ 20 పరుగులు దాటిన తర్వాత ఒక ఎండ్‌లో స్పిన్నర్‌ను, మరొక ఎండ్‌లో పేస్ బౌలర్‌ను ఉపయోగించి పరుగులు కట్టడి చేసి ఉండాలి. ముఖ్యంగా వాషింగ్టన్ సుందర్‌ను చాలా త్వరగా బౌలింగ్ చేయడానికి పిలిచి ఉండాలి. ఈ తప్పులన్నీ చాలా పెద్ద ప్రభావాన్ని చూపుతాయి" అని జట్టు వ్యూహాలపై తన అసంతృప్తిని వ్యక్తం చేశారు."ఈ సలహాలన్నీ డ్రెస్సింగ్ రూమ్ నుంచి కెప్టెన్‌కు అందిస్తున్నారా లేదా నాకు తెలియదు. కానీ ఇలాంటి తప్పులన్నీ సరిచేసి ఉండాలి" అని అశ్విన్ పేర్కొన్నారు. భారత బౌలర్లు వేసిన మొత్తం 76.2 ఓవర్లలో, స్పిన్నర్లు కేవలం 8 ఓవర్లు మాత్రమే వేశారని గమనించడం ముఖ్యం. అంతేకాదు, మొదటి ఇన్నింగ్స్‌లో వాషింగ్టన్ సుందర్ ఒక్క ఓవర్ కూడా వేయలేదు, జడేజా కేవలం రెండు ఓవర్లు మాత్రమే వేశాడు. ఈ గణాంకాలు స్పిన్నర్లను తక్కువగా ఉపయోగించారన్న అశ్విన్ వాదనకు బలం చేకూరుస్తాయి.



## పాక్ క్రికెటర్‌తో తమన్నా పెళ్లి?

పాకిస్థాన్ క్రికెట్ జట్టు మాజీ ఆల్‌రౌండర్ అబ్దుల్ రజాక్, నటి తమన్నా భాటియాతో తన సంబంధంపై వచ్చిన పుకార్ల కారణంగా మరోసారి వార్తల్లో నిలిచారు. 2020లో రజాక్, తమన్నాల మధ్య ప్రేమ వ్యవహారం, వివాహం గురించి తీవ్రమైన ఊహాగానాలు చెలరేగాయి. ఈ వార్తలపై తమన్నా భాటియా ఇటీవల ఒక ఇంటర్వ్యూలో స్పష్టతనిస్తూ వాటిని పూర్తిగా ఖండించారు.ఎఔఆ లబ ఇఔఉ: భారత కోచింగ్ స్టాఫ్‌కు నిద్ర కరువైంది!.. కారణం ఆ ఇంగ్లీష్ బ్యాటరే!ఎఔఆ లబ ఇఔఉ: భారత కోచింగ్ స్టాఫ్‌కు నిద్ర కరువైంది!.. కారణం ఆ ఇంగ్లీష్ బ్యాటరే!2020లో తమన్నా భాటియా పాకిస్తానీ క్రికెటర్ అబ్దుల్ రజాక్‌ను రహస్యంగా పెళ్లి చేసుకున్నారని వార్తలు జోరుగా ప్రచారంలోకి వచ్చాయి. అయితే ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని తమన్నా తాజాగా వెల్లడించారు. "ఇంటర్నెట్ చాలా సరదా ప్రదేశం" అని పేర్కొంటూ, ఇంటర్నెట్ ప్రకారం తాను కొంతకాలం అబ్దుల్ రజాక్‌ను వివాహం చేసుకున్నానని చమత్కరించారు.అబ్దుల్ రజాక్‌తో తన పరిచయం గురించి వివరిస్తూ.. "అబ్దుల్ రజాక్‌తో నా మొదటి పరిచయం ఒక నగల దుకాణం ప్రారంభోత్సవం సందర్భంగా జరిగింది. అక్కడ కలిశాం తప్ప, మా మధ్య ఎలాంటి వ్యక్తిగత సంబంధాలు లేవు" అని తమన్నా స్పష్టం చేశారు. ఈ పుకార్ల వల్ల తాను ఎంతో సిగ్గుపడ్డానని.. "క్షమించండి సార్. మీకు పిల్లలు ఉన్నారు. మీ జీవితం గురించి నాకు ఏమీ తెలియదు, కానీ ఈ పుకార్లు చాలా సిగ్గుచేటుగా ఉన్నాయి" అంటూ రజాక్‌కు పరోక్షంగా క్షమాపణలు కూడా చెప్పారు. తమన్నా ఇచ్చిన ఈ స్పష్టతతో అబ్దుల్ రజాక్‌తో ఆమె ఎఫైర్ వార్తలకు తెరపడింది.అబ్దుల్ రజాక్ పాకిస్థాన్ క్రికెట్ జట్టులో గొప్ప ఆల్‌రౌండర్. అతను 1996లో పాకిస్థాన్ తరఫున అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. అబ్దుల్ రజాక్ తన మీడియం పేస్ బౌలింగ్‌తో పాటు తన వేగవంతమైన బ్యాటింగ్‌కు కూడా ప్రసిద్ధి చెందారు. తన ఆల్ రౌండ్ ఆటతో అతను పాకిస్థాన్‌కు చాలా సార్లు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. అబ్దుల్ రజాక్ కెరీర్ గురించి చెప్పాలంటే, అతను పాకిస్తాన్ తరఫున 265 వన్డేలు ఆడి 5,080 పరుగులు చేయడమే కాకుండా 269 వికెట్లు కూడా పడగొట్టాడు

## రెండు వికెట్లు తీసిన సిరాజ్.. ఉత్కంఠంగా ఓవల్ టెస్టు



ఓవల్ : ఇంగ్లండ్‌తో జరుగుతున్న అయిదో టెస్టు ఉత్కంఠ రేపుతోంది. ఆఖరి రోజు 35 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఇండ్లండ్‌కు సిరాజ్ షాకిచ్చాడు. రెండు వికెట్లను తీశాడతను. జేమీ స్మిత్, ఓవర్టన్‌ను ఔట్ చేశాడు. గెలుపు కోసం ఇండియా మరో రెండు వికెట్లు తీయాలి. ఒకవేళ ఇంగ్లండ్ గెలవాలంటే మరో 20 రన్స్ చేయాల్సి ఉంది. వాస్తవానికి ఓవల్ పిచ్‌లో ఉదయం వర్షం కురిసింది. చినుకులు కురుస్తున్నా క్రికెటర్లు ఆడారు. కొన్ని ఓవర్ల తర్వాత స్టేడియంలో ఫ్లడ్‌లైట్లు ఆన్ చేశారు.ఈ మ్యాచ్‌లో ఇప్పటికే సిరాజ్ నాలుగు వికెట్లు తీసుకున్నాడు. 374 టార్గెట్‌తో ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ ఆడుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం సిరీస్‌లో 2-1 తేడాతో ఇంగ్లండ్ ఆధిక్యంలో ఉంది.

## ఓడిపోయే మ్యాచ్‌ను గెలిపించిన సిరాజ్



ఇంగ్లండ్ పర్యటనను టీమిండియా చిరస్మరణీయమైన విజయంతో ముగించింది. ఉత్కంఠకే ఊపిరి అందని రీతిలో సాగిన ఆఖరి టెస్ట్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చిన టీమిండియా 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. 339/6 ఓవర్ నైట్ స్కోర్‌తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్.. 85.1 ఓవర్లలో 367 పరుగులకు ఆలౌటైంది. మహమ్మద్ సిరాజ్(5/104) ఐదు వికెట్లతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ గెలుపుతో ఐదు టెస్ట్‌ల సిరీస్ 2-2తో సమంగా నిలిచింది. ఈ ఐదు టెస్ట్‌ల సిరీస్ చరిత్రలోనే ది బెస్ట్‌గా నిలిచింది.ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌ను జెమీ ఓవర్టన్ రెండు బౌండరీలతో దూకుడుగా ప్రారంభించాడు. కానీ సిరాజ్.. జెమీ స్మిత్(2)ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చి భారత శిబిరంలో ఆశలు రేకెత్తించాడు. తన మరుసటి ఓవర్‌లో దూకుడుగా ఆడిన జెమీ ఓవర్టన్(9)ను సిరాజ్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. జోష్ టంగ్(0)ను స్టన్నింగ్ యార్కర్‌తో ప్రసిధ్ కృష్ణ క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో మ్యాచ్ ఉత్కంఠగా మారగా.. జట్టు కోసం తీవ్ర గాయంతో క్రిస్ వోక్స్ బ్యాటింగ్‌కు దిగాడు.ఒంటి చేత్తోనే బ్యాటింగ్ చేసేందుకు సాహసం చేశాడు. వోక్స్ సాయంతో అట్కిన్సన్ జట్టు విజయం కోసం పోరాడాడు. సిరాజ్ బౌలింగ్‌లో అతను భారీ షాట్ కొట్టగా.. బౌండరీ లైన్‌పై ఆకష్ దీప్ క్యాచ్ వదిలేసాడు. దాంతో అది సిక్సర్‌గా మారింది. ఆ తర్వాతి మూడు బంతులను డాట్ అవ్వగా.. ఆఖరి బంతికి బై రూపంలో సింగిల్ వచ్చింది. దాంతో మళ్లీ అట్కిన్సన్ స్ట్రైకింగ్‌లోకి వచ్చాడు.ప్రసిధ్ కృష్ణ బౌలింగ్‌లో అట్కిన్సన్ మూడు పరుగులు చేసి మళ్లీ స్ట్రైక్ తీసుకున్నాడు. కానీ సిరాజ్.. అట్కిన్సన్‌ను క్లీన్ బౌల్డ్ చేసి భారత విజయాన్ని లాంఛనం చేశాడు. బంతి బంతికి సమీకరణం మారిన ఈ మ్యాచ్‌లో విజయం టీమిండియానే వరించింది. మహమ్మద్ సిరాజ్ ఒంటి చేత్తో టీమిండియా ఓటమిని తప్పించాడు. సెంచరీలతో చెలరేగిన జో రూట్, హ్యారీ బ్రూక్‌లు ఔటవ్వడం ఈ మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్‌గా మారింది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 224 పరుగులు చేయగా.. ఇంగ్లండ్ 247 పరుగులకు ఆలౌటైంది. అనంతరం భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 396 పరుగుల భారీ స్కోర్ చేసి 374 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది.

## భారత కోచింగ్ స్టాఫ్‌కు నిద్ర కరువైంది!.. కారణం ఆ ఇంగ్లీష్ బ్యాటరే!

ఎఔఆ లబ ఇఔఉ: లండన్‌లోని కెన్నింగ్టన్ ఓవల్ స్టేడియం వేదికగా ఇండియా, ఇంగ్లండ్ జట్ల మధ్య చివరి టెస్ట్ మ్యాచ్ ఉత్కంఠగా సాగుతోంది. మూడో రోజు చివరికి భారత్ పటిష్ట స్థితిలో ఉన్నప్పటికీ, నాలుగో రోజు ఆట ముగిసేసరికి పరిస్థితి ఇంగ్లండ్‌కు అనుకూలంగా మారింది. ఇంగ్లీష్ బ్యాటర్ల అద్భుత ప్రదర్శనతో టీమిండియా తీవ్ర ఒత్తిడిలోకి వెళ్లింది. ఈ సిరీస్ మొత్తంలో ఒక ఇంగ్లీష్ బ్యాటర్ తమ కోచింగ్ స్టాఫ్‌కు నిద్రపట్టకుండా చేశాడని భారత బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్ స్వయంగా ఒప్పుకున్నారు.ఎఔఆ లబ ఇఔఉ: గిల్ ఒక్క మాట.. ఓవల్ టెస్ట్ గమనాన్నే మార్చేసిన మంత్రం!ఎఔఆ లబ ఇఔఉ: గిల్ ఒక్క మాట.. ఓవల్ టెస్ట్ గమనాన్నే మార్చేసిన మంత్రం!నాలుగో రోజు ఆటలో ఇంగ్లండ్ ఒక దశలో 106 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన హ్యారీ బ్రూక్(111), జో రూట్(105) అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. వీరిద్దరూ కలిసి 4వ వికెట్‌కు ఏకంగా 195 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పి ఇంగ్లండ్‌ను విజయానికి చేరువ చేశారు. జో రూట్ ఈ సిరీస్‌లో భారత బౌలర్లకు పలుమార్లు తలనొప్పిగా మారాడు. కీలక సమయాల్లో సెంచరీలు, అర్ధ సెంచరీలు సాధించి భారత వ్యూహాలను దెబ్బతీశాడు. ఈ ప్రదర్శనతో భారత జట్టు మేనేజ్మెంట్ తీవ్ర ఆందోళన చెందింది. మోర్నే మోర్కెల్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. "జో రూట్ మా నిద్రను దూరం చేశాడు. అతన్ని చివరికి ఔట్ చేసినప్పుడు నేను చాలా సంతోషించాను" అని చెప్పుకొచ్చారు. ఇది రూట్ వికెట్ పట్ల భారత శిబిరంలో ఎంత ఉపశమనం ఉందో తెలియజేస్తుంది.ఈ టెస్ట్ సిరీస్‌లో భారత ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ అద్భుతమైన బౌలింగ్‌తో అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాడు. తన స్వింగ్, పేస్, సరైన లెంగ్త్‌తో అతను బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. దీనికిగానూ సిరాజ్ అన్ని వర్గాల నుంచి ప్రశంసలు అందుకుంటున్నాడు. భారత ఆటగాళ్లతో పాటు ఇంగ్లీష్ దిగ్గజం జో రూట్ కూడా సిరాజ్ బౌలింగ్‌ను మెచ్చుకున్నాడు. బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్ ఈ విషయం గురించి మాట్లాడుతూ, "మహ్మద్ సిరాజ్‌కు గుర్తింపు లభించినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. మ్యాచ్‌కు ముందు అతనితో మాట్లాడినప్పుడు, తనకు ఆడే అవకాశం వస్తే ఖచ్చితంగా ఆడతానని నమ్మకంగా చెప్పాడు" అని వెల్లడించారు. మహ్మద్ సిరాజ్ ఆత్మవిశ్వాసాన్ని, అతని అంకితభావాన్ని ఈ వ్యాఖ్యలు స్పష్టం చేస్తాయి.



# ఒకసారి వాడిన వంట నూనెను మళ్లీ మళ్లీ వాడుతున్నారా? ఇది మీ ఆరోగ్యానికి చాలా హానికరం.సైడ్ ఎఫెక్ట్స్ తెలుసుకోండి



వాస్తవానికి ఒకసారి ఉపయోగించిన వంట నూనెను మళ్లీ ఉపయోగించడం మీ ఆరోగ్యానికి హానికరం. చాలా మంది వంట కోసం ఆవాల నూనె, ఆలివ్ నూనె లేదా శుద్ధి చేసిన నూనెను ఉపయోగిస్తారు, కానీ సరైన మార్గం తెలియదు. ఈ రోజుల్లో అన్ని ఇళ్లలో వంట కోసం నూనె వాడకం వేగంగా పెరుగుతోంది. చాలా ఇళ్లలో, పూరీ, భాజీ లేదా ఏదైనా వేయించిన ఆహారం తర్వాత మిగిలిపోయిన నూనెను మళ్లీ ఉపయోగించడం జరుగుతుంది, ఈ నూనెను తిరిగి ఉపయోగించడం సాధారణం. దాదాపు ప్రతి ఇంట్లో మిగిలిపోయిన వంటనూనెను వాడుతున్నారు. వేయించడానికి ఉపయోగించే నూనెలో కొంత భాగాన్ని ప్రజలు కూరగాయలు, పరాటాలు లేదా ఏదైనా ఇతర వంటకాలను తయారు చేయడానికి ఉపయోగిస్తారు. కానీ ఒకసారి ఉపయోగించిన నూనెను మరొక ఉత్పత్తి చేయడానికి రీసైక్లింగ్ చేయడం చాలా హానికరం.ఆయిల్‌ను మళ్లీ వేడి చేయడం వీలైనంత వరకు మానుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వాడిన నూనె చల్లబడిన తర్వాత మళ్లీ ఉపయోగించడం వల్ల శరీరంపై హానికరమైన ప్రభావాలు ఉంటాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, నూనెను ఎన్నిసార్లు సురక్షితంగా తిరిగి ఉపయోగించవచ్చనేది అందులో వేయించిన ఆహార రకాన్ని బట్టి ఉంటుంది. ఇది ఏ రకమైన నూనె, ఏ ఉష్ణోగ్రత వద్ద మరియు ఎంతకాలం వేడి చేయబడిందో కూడా ముఖ్యమైనది. నిజానికి ఒకసారి వాడిన నూనెను మళ్లీ ఉపయోగించడం ఆరోగ్యానికి హానికరం. ఒకసారి వాడిన తర్వాత మిగిలిన నూనెను మళ్లీ ఉపయోగించడం వల్ల కలిగే ప్రభావం గురించి ఇక్కడ తెలుసుకోండి.అధ్యయనాల ప్రకారం, వంట నూనెను మళ్లీ వేడి చేయడం వల్ల విషపూరిత పదార్థాలను విడుదల చేస్తుంది మరియు శరీరంలో ఫ్రీ రాడికల్స్‌ను కూడా పెంచుతుంది, ఇది వాపు మరియు వివిధ దీర్ఘకాలిక వ్యాధులకు దారితీస్తుంది. ఈఊఎంఎ (ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) మార్గదర్శకాల ప్రకారం, నూనెను మళ్లీ వేడి చేయడం ఎల్లప్పుడూ మానుకోవాలి. ఈఊఎంఎ ఆహారాన్ని మూడు సార్లు వేయించిన తర్వాత మిగిలిన నూనెను మళ్లీ ఉపయోగించుకూడదు.వంట నూనెను తిరిగి ఉపయోగించడం, ముఖ్యంగా అధిక ఉష్ణోగ్రతల వద్ద, ట్రాన్స్ ఫ్యాట్‌లు, ఆల్డిహైడ్‌లు మరియు పాలీసైక్లిక్ ఆరోమాటిక్ హైడ్రోకార్బన్‌లు (ఖంఊలు) వంటి హానికరమైన సమ్మేళనాలకు దారితీయవచ్చు. ఈ సమ్మేళనాలు ఆరోగ్యానికి హానికరం. ముఖ్యంగా మెదడులో ఆక్సీకరణ ఒత్తిడిని పెంచుతుంది.అల్జీమర్స్ వంటి దీర్ఘకాలిక వ్యాధి వస్తుంది. న్యూరో ఇన్ఫ్లమేషన్, న్యూరో డైజెస్టివ్ రుగ్మతలతో బాధపడుతారు.మీరు ఒకసారి ఉపయోగించిన నూనెను మళ్లీ మళ్లీ ఉపయోగిస్తే, క్యాన్సర్ ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. వాస్తవానికి, నూనెను పదేపదే వేడి చేయడం వల్ల దానిలో ఫ్రీ రాడికల్స్ ఏర్పడతాయి. దీనితో పాటు, దానిలోని అన్ని యాంటీ ఆక్సిడెంట్లు కూడా నాశనం అవుతాయి. అటువంటి పరిస్థితిలో, వారు ఆహారం ద్వారా మీ శరీరంలోకి ప్రవేశించే క్యాన్సర్ కారకాలను పెంచడం ప్రారంభిస్తారు. ఉపయోగించిన నూనెను తీసుకోవడం వల్ల కడుపు క్యాన్సర్, గాల్ బ్లాడర్ క్యాన్సర్, కాలేయ క్యాన్సర్ మొదలైన వాటి ప్రమాదాన్ని పెంచుతుంది.ఉపయోగించిన నూనెను పదేపదే రీసైక్లింగ్ చేయడం వల్ల మీకు గుండె సమస్యలు కూడా వస్తాయి. వాస్తవానికి, ఒకసారి ఉపయోగించిన నూనెను రీసైక్లింగ్ చేయడం వల్ల మీ శరీరంలో కొవ్వు పెరుగుతుంది, ఇది మీ గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. ఉపయోగించిన నూనెను అధిక వేడి మీద మళ్లీ వేడి చేయడం వల్ల అందులోని కొవ్వు ట్రాన్స్ ఫ్యాట్స్‌గా మారుతుంది, ఇవి మన శరీరానికి చాలా హానికరం. అలాంటప్పుడు నూనెను పదే పదే వాడటం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది.మిగిలిపోయిన



నూనెను పదేపదే మళ్లీ ఉపయోగించడం వల్ల కడుపు సమస్యలు తీవ్రమవుతాయి. ఉపయోగించిన నూనెను తిరిగి ఉపయోగించడం ద్వారా, మీరు అల్సర్లు, అసిడిటీ, వాపు మొదలైన వాటితో బాధపడవచ్చు. అంతే కాదు, మిగిలిపోయిన నూనెను ఉపయోగించడం మన జీర్ణక్రియకు కూడా మంచిది కాదు. ఇది అజీర్ణం, మలబద్ధకం మరియు విరేచనాలు వంటి సమస్యలను కూడా కలిగిస్తుంది.వేయించిన తర్వాత మిగిలిపోయిన నూనెను మళ్లీ ఉపయోగించడం వల్ల కూడా ఊబకాయం వస్తుంది. అంతే కాదు, మిగిలిపోయిన నూనెతో చేసిన ఆహారాన్ని తీసుకోవడం కూడా మధుమేహానికి దారి తీస్తుంది. కాబట్టి ఉపయోగించిన నూనెను వీలైనంత వరకు తిరిగి వాడకూడదు.మీకు అధిక రక్తపోటు ఉన్నట్లయితే, మీరు మిగిలిపోయిన నూనెను ఉపయోగించకుండా ఉండాలి. పదేపదే వేడి చేయడంతో, నూనె ఉచిత కొవ్వు ఆమ్లాలు మరియు రాడికల్‌లను విడుదల చేస్తుంది, ఇది అనియంత్రిత రక్తపోటుకు దారితీస్తుంది.

# కళ్లను చూస్తే రోగం చెప్పవచ్చు.. కళ్లు ఎందుకు అదురుతాయో తెలుసా..?

మీకెప్పుడైనా కనురెప్పలు అదిరాయా ? ఖచ్చితంగా అదిరే ఉంటాయి. ఎందుకంటే అది సహజం. కానీ అలా ఎందుకు జరుగుతుందో ఎప్పుడైనా ఆలోచించారా ? దానికి అసలు కారణం ఏంటో మీకు చెబుతాం. అదొకటే కాదు. కళ్లను చూసి ఆరోగ్యం ఎలా ఉందో కూడా ఇట్టే పసిగట్టవచ్చని బ్రిటన్‌లోని ఆంగ్లియా రస్కిన్ యూనివర్సిటీ రీసెర్చ్ ఇన్నోవేషన్ విభాగం ప్రొఫెసర్ బర్బరా చెబుతున్నారు. ఏ టెస్టులు చేయకుండానే కళ్లను చూసి అనేక రకాల ఆరోగ్య సమస్యలను గుర్తించవచ్చని అన్నారు. రోగి కళ్ళలోకి లైట్ వేసి డాక్టర్ చెక్ చెయ్యటం మీరు చూసే ఉంటారు. అలా ఎందుకు చేస్తారో తెలుసా.. కనుపాప వెలుతురుకు తక్షణమే స్పందిస్తుంది. ప్రకాశవంతమైన వాతావరణంలో కనుపాప చిన్నదవుతుంది. వెలుతురు తగ్గే కొద్దీ కనుపాప పెద్దది అవుతుంది. షుగర్ ఉన్నవారు ఉదయం పరగడుపున పాలు టీ తాగవచ్చా?తాగితే ఏమవుతుంది? కనుపాప పరిణామం హెచ్చుతగ్గుల ప్రతిస్పందన నెమ్మదిగానో, ఆలస్యంగానో జరిగితే అది అనారోగ్యానికి సూచన, కనుపాప స్పందనల్లో తేడా ఉంటే అల్జీమర్స్ వంటి వ్యాధులు మందుల ప్రభావానికి అది సంకేతం కావచ్చు. కంటిలోని తెల్లగుడ్డు రంగు మారటం కూడా మన శరీరంలో ఏదో తేడా ఉందని ఇందుకు సంకేతం కావచ్చు. కళ్లు ఎరుపు రంగులోకి రక్తంతో ఎరుపెక్కిన రంగులో కనిపిస్తే అది అధిక మోతాదులో మద్యం లేదా మాదకద్రవ్యాలను తీసుకున్న దానికి సంకేతం కావచ్చు. కళ్లలోన ఇన్ఫెక్షన్ కారణంగా కూడా కళ్లు ఎర్రగా మారవచ్చు. 'ఈ' 10 వ్యాధులు ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మరణాలకు కారణమవుతాయి, కరోనా కంటే అధ్వాన్నంగా, చిఊూ యొక్క షాకింగ్ నివేది కంటిలోని తెల్లగుడ్డు పసుపు రంగులోకి మారితే అది జాండీస్, కామెర్ల జబ్బు. కాలేయం వాపు జన్యుపరమైన లేదా ఆటో ఇమ్యూన్ జబ్బులు, కొన్ని రకాల మందులు, వైరస్ లు, ట్యూమర్లు వంటి వాటి వల్ల కూడా ఈ జబ్బు రావచ్చు. కంటి తెల్లగుడ్డు మీద ఒక ఎర్రని రక్తపు చార వంటి



గుర్తు కనిపించింది అంటే అక్కడ రక్తనాళాలు చిట్లిందనేందుకు సంకేతం. ఈ పరిస్థితికి చాలా సందర్భాల్లో కారణాలు తెలియవు. కొన్ని రోజుల్లోనే ఆ చార కనిపించకుండా పోతుంది. అధిక రక్తపోటుతో గానీ మధుమేహానికి గానీ లేదా రక్త సరఫరాలో గడ్డలు కట్టి అడ్డంకులు ఏర్పడి అధిక రక్తస్రావానికి దారితీయడానికి గానీ తెల్లగుడ్డు మీద ఎర్రని చార సూచిక కావచ్చు. కంటిలోని నల్లగుడ్డు చుట్టూ తెల్లని లేదా బూడిద రంగు వలయం కనిపిస్తే అది తరచుగా అధిక కొవ్వుకు చిహ్నంగా గుండె జబ్బు ప్రమాదం ఎక్కువగా ఉందని చెప్పే సంకేతంగా భావిస్తారు. ఈ వలయం మద్యపాన వ్యసనాన్ని కూడా వెల్లడించవచ్చు. అలాగే వయోవృద్ధుల కలలో కూడా ఈ వలయాలు కనిపిస్తుంటాయి. కొందరికి సహజంగానే కళ్లు బయటకు పొడుచుకు వచ్చినట్లు ఉండొచ్చు. కానీ ఉబ్బెత్తు కళ్లు లేనివారికి కళ్ళు బయటకు పొంగుతున్నట్లుగా రావడం మొదలైతే అందుకు థైరాయిడ్ గ్రంధి సమస్య కారణం కావచ్చు. దీనికి చికిత్స తీసుకోవాలి. ఒకటి కన్నా బయటకు పొడుచుకు వచ్చినట్లయితే ఏదైనా గాయం లేదా ఇన్ఫెక్షన్ దానికి కారణం కావచ్చు. కంటి వెనుక ట్యూమర్ ఏర్పడడం కూడా కారణం కావచ్చు. కనురెప్పలు అదరటం కూడా చాలా తరచుగా జరుగుతుంటుంది. దీనికి ఇరిటేషన్, శరీరంలో వేడి సెగలు కారణం కావచ్చు. ఒక్కోసారి అవి కనిపించే దానికన్నా చాలా తీవ్రంగా ఉన్నట్లు అనిపిస్తూ ఉంటాయి. ఈకలు లేదా కనురెప్పలు ఆడటం అనే ఈ పరిస్థితి చాలా వరకు ఒత్తిడి వల్ల కానీ పోషకాహార సంతులనం లోపించడం వల్ల కానీ అధిక మోతాదులో కెఫిన్ సేవించడం వల్ల కానీ జరుగుతుంది. అయితే దీని వల్ల ఎలాంటి ప్రమాదం లేదు.

# ఈ లక్షణాలుంటే మీకు కిడ్నీ సమస్య ఉన్నట్టే..!! ముందే జాగ్రత్తపడండి..!!

ప్రపంచవ్యాప్తంగా ప్రతి 10 మందిలో ఒకరికి కిడ్నీ సంబంధిత వ్యాధి ఉన్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. ఇండియన్ సొసైటీ ఆఫ్ నెఫ్రాలజీ ప్రచురించిన తాజా అధ్యయనం ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 84 కోట్ల మంది దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధి, క్రానిక్ కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారు. ఇటీవల కాలంలో మరణాలకు కారణమవుతున్న 10 ప్రధాన వ్యాధుల్లో ఇది ఏడో స్థానంలో ఉంది. ఒక్క భారత్‌లోనే ఏటా 2 లక్షల నుంచి 2:30 లక్షల మంది కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నట్లు ఇండియన్ సొసైటీ ఆఫ్ నెఫ్రాలజీ తన జర్నల్‌లో పేర్కొంది. అలాగే భారత్‌లో పెద్దవారిలో ఎనిమిది నుంచి 10% మంది దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్నారని చెప్పింది. దీనికి ప్రధాన కారణం కిడ్నీ సంబంధిత వ్యాధులను ప్రాథమిక దశలో గుర్తించకపోవడం ఏంటని సమస్య తీవ్రమైన తర్వాత ఇది బయటపడుతుందని ఎంజీఎం హెల్త్ కేర్ హాస్పిటల్ సీనియర్ యూరాలజిస్ట్ మిల్లీమేటర్ చెప్పారు.శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాల్లో కిడ్నీలు కూడా ఉన్నాయి. ఇది రక్తంలోని వ్యర్థాలను శరీరానికి అవసరమైన ఖనిజాలలో మూత్రం ద్వారా బయటకు పంపించి స్వచ్ఛమైన రక్తాన్ని శరీరమంతటా పంపిణీ చేస్తాయి. అయితే మన జీవనశైలి తీసుకునే ఆహారం, అలవాట్లు, వంశపారంపర్య సమస్యలు, అనవసర ట్యాబ్లెట్లు మింగడం, ఇతర ఆరోగ్య సమస్యలు, కిడ్నీల పనితీరుపై ప్రభావం చూపుతాయి. కిడ్నీ పనితీరు మందగించి శరీరంలోని వ్యర్థాల తొలగింపు విధులు సక్రమంగా నిర్వహించలేనప్పుడు మాత్రమే పలు రకాల కిడ్నీ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. తొలిదశలో ఎలాంటి లక్షణాలు కనిపించకుండానే ఈ వ్యాధులు ముదిరిపోతాయి. రోజురోజుకి వ్యాధి ముదురుతున్నప్పుడు లక్షణాలు ఒక్కొక్కటిగా కనిపించడం మొదలవుతుందని, ఆ తర్వాత వైద్య పరీక్షల ద్వారా వ్యాధి ఏ స్థాయిలో ఉంది? ఎలాంటి వ్యాధితో ఇబ్బంది పడుతున్నారో తెలుసుకోవచ్చని డాక్టర్ మిల్లీమేటర్ చెబుతున్నారు.దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధికి గురైన వారు చాలా కాలం బాధపడాల్సి వస్తుంది. దయాబెటిస్ హైబీపీ ఉన్నవారిలో ఈ వ్యాధి చాలా సాధారణంగా కనిపిస్తుంది. ప్రారంభ దశలో లక్షణాలు కనిపించవు. వీటిని పూర్తిగా నయం చేయడం కష్టం.


# షుగర్ ఉన్నవారు ఉదయం పరగడుపున పాలు టీ తాగవచ్చా?తాగితే ఏమవుతుంది?

మధుమేహం అనేది మీ శరీరం ఆహారాన్ని ఎలా శక్తిగా మారుస్తుందో ప్రభావితం చేసే దీర్ఘకాలిక ఆరోగ్య సమస్య. ఇది అధిక రక్తంలో చక్కెర స్థాయిలను కలిగి ఉంటుంది. దీన్ని సరిగ్గా నిర్వహించకపోతే తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. సహజంగా చెప్పాలంటే, మధుమేహం అనేది కోలుకోలేని ఆరోగ్య పరిస్థితి, ఇక్కడ ప్యాంక్రియాస్ తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని కోల్పోతుంది లేదా మీ శరీరం ఉత్పత్తి చేసే ఇన్సులిన్‌ను ఉపయోగించగల సామర్థ్యాన్ని కోల్పోతుంది. ఇన్సులిన్ ఒక ముఖ్యమైన హార్మోన్, ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది మరియు మీ కణాలను శక్తి కోసం గ్లూకోజ్‌ని ఉపయోగించడానికి అనుమతిస్తుంది. మధుమేహంలో ప్రధానంగా రెండు రకాలు ఉన్నాయి: టైప్ 1 మరియు టైప్ 2. స్త్రీలు ఎలాంటి పురుషులను ఇష్టపడతారు?ఆ రహస్యం ఏంటో మీకు తెలుసా! పైన చెప్పినట్లుగా, మధుమేహం కోలుకోలేనిది కానీ కొన్ని జీవనశైలి మార్పులతో సులభంగా నియంత్రించవచ్చు.ఇక్కడ, మీ సాధారణ ఆహారపు అలవాట్లు మీ రక్తంలో చక్కెర స్థాయిలను ఎలా ప్రభావితం చేస్తాయో మరియు మధుమేహం లక్షణాలకు మిమ్మల్ని ఎలా హాని





చేయగలదో మేము హైలైట్ ఇక్కడ తెలుసుకోండి. ఈ రోజు మీకు మధుమేహం ఉంటే ఖాళీ కడుపుతో పాల టీ తాగవచ్చా? నిపుణుడి నుండి సమాధానాన్ని తెలుసుకుందాం. న్యూమరాలజీ ప్రకారం ఈ వారంలో ఈ తేదీల్లో పుట్టిన వారికి డబ్బు సంపాదించే యోగం ఉంది మధుమేహం అధిక రక్తంలో చక్కెర స్థాయిల ద్వారా వర్గీకరించబడుతుంది, జాగ్రత్తగా పర్యవేక్షించడం మరియు స్మార్ట్ ఆహార నిర్ణయాలు అవసరం. కొన్ని ఆహారాలు మరియు పానీయాలు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి, మరికొన్ని హానికరమైన స్పైక్‌లను కలిగిస్తాయి. మెరుగైన జీవక్రియ మరియు దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడం వంటి ఆరోగ్య ప్రయోజనాలకు టీ ప్రసిద్ధి చెందింది. రక్తంలో అధిక చక్కెర స్థాయిలతో వ్యవహరించేటప్పుడు మీరు పాలు టీ తాగినప్పుడు మీ శరీరానికి ఏమి జరుగుతుంది? ఆయుర్వేదం ప్రకారం, ఖాళీ కడుపుతో మిల్క్ టీ తాగడం వల్ల మీ రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి, ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు చెడు సంకేతం. టీలోని కెఫిన్ రక్తంలో చక్కెర అసమతుల్యతను మరింత దిగజారుస్తుంది, ఇది మధుమేహంతో సంబంధం ఉన్న అసౌకర్యం మరియు ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తుంది.

# ఎక్కువ నీరు త్రాగడం కూడా ప్రమాదకరమే, అది మిమ్మల్నిచంపేస్తుంది, ఎలాగంటారా?



తాగునీరు మన శరీరానికి ఎంత అవసరమో మనందరికీ తెలుసు. అందుకే నీటిని అమృతం అని కూడా అంటారు. కానీ నీరు ఎక్కువగా తాగడం వల్ల శరీరానికి హాని కలుగుతుందని కొందరి అభిప్రాయం. అయితే ఇందులో ఎంతవరకు నిజముందో నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం. నీరు మనందరికీ అమృతం. శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచడం ఆరోగ్యంగా ఉండటానికి చాలా ముఖ్యం మరియు హైడ్రేటెడ్ గా ఉండటానికి తగినంత నీరు త్రాగటం చాలా ముఖ్యం. నీరు త్రాగడం వల్ల కలిగే అనేక ప్రయోజనాలను మనందరికీ తెలుసు, కానీ చాలా సార్లు ప్రజలు తమ దాహాన్ని తీర్చుకోవడానికి చాలా ఎక్కువ నీరు తాగుతారు, ఇది ప్రమాదకరమైనది. ఈ అలవాటు మరణానికి కూడా కారణం కావచ్చు. ఇది నీటి విషానికి కారణమవుతుంది, ఇది ప్రాణాంతకంగా పరిగణించబడుతుంది. అందుకే ఒకేసారి ఎక్కువ నీరు తాగకూడదు. నేటి రాశిఫలాలు: ఓ రాశి వారి అహం మొండితనం వల్ల చాలా నష్టపోవల్సి ఉంటుంది. 08 ఆగస్ట్ రాశిఫలాన్ని తెలుసుకోండి 'ఈ' 10 వ్యాధులు ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మరణాలకు కారణమవుతాయి, కరోనా కంటే అధ్వాన్నంగా, చిఊూ యొక్క షాకింగ్ నివేది కానీ నీటి కొరతను అధిగమించడానికి, ప్రజలు అవసరానికి మించి నీటిని తాగడం ప్రారంభిస్తారు, ఇది ప్రాణాంతకంగా పరిగణించబడుతుంది. అందుకే ఒకేసారి ఎక్కువ నీరు తాగకూడదు. రోజులో ఎక్కువ నీరు త్రాగడం వల్ల కలిగే నష్టాలను తెలుసుకుందాం. ఎక్కువ నీరు త్రాగడం వల్ల కలిగే ష్టాలు తగినంత నీరు తాగడం ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ, దానిని ఎక్కువగా తాగడం కూడా తీవ్రమైన హానిని కలిగిస్తుంది. చాలా మంది, ముఖ్యంగా వేడి వాతావరణంలో వ్యాయామం చేసేవారు, తగినంత నీరు తాగడం లేదని ఆందోళన చెందుతారు. అయినప్పటికీ, శరీరంలోని అదనపు నీరు నీటి విషాన్ని కలిగిస్తుంది. నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం. నిపుణులు ఏమంటున్నారు? ఎక్కువ నీరు తాగడం హైపోనాట్రేమియా లేదా వాటర్ ఇంటాక్సికేషన్ అని కూడా అంటారు నిపుణులు. ఇది శరీరం యొక్క ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్‌కు భంగం కలిగించే పరిస్థితి. అధిక నీరు రక్తంలో సోడియం స్థాయి తగ్గడం వల్ల కణాలు ఉబ్బుతాయి. తీవ్రమైన సందర్భాల్లో, ఇది మూర్ఛలకు దారితీయవచ్చు, ఒక వ్యక్తి కోమాలోకి వెళ్లవచ్చు లేదా మరణం కూడా కావచ్చు. ఎక్కువ నీరు త్రాగడం వల్ల కిడ్నీల మీద అధిక భారం పడుతుంది అంతే కాకుండా నీరు ఎక్కువగా తాగడం వల్ల తలనొప్పి, వికారం, వాంతులు, గందరగోళం వంటి సమస్యలు కూడా వస్తాయి. శరీరం నుండి అదనపు నీటిని తొలగించడంలో సహాయపడే కిడ్నీలు, ఎక్కువ నీరు త్రాగడం వల్ల అధిక భారం పడతాయి, తద్వారా తగినంత నీటిని తొలగించలేవు. ఎక్కువ నీరు త్రాగితే శరీరం ఉబ్బడం ప్రారంభమవుతుంది ఎక్కువ నీరు తాగడం వల్ల రక్తంలో తక్కువ సోడియం కారణంగా, శరీరం ఉబ్బడం ప్రారంభమవుతుంది. వెంటనే గుర్తించి చికిత్స చేయకపోతే మరణానికి కూడా దారి తీస్తుంది. నీరు విషపూరితం కాకుండా కొబ్బరి నీళ్ళు, తాజా పండ్ల రసం మీ శరీరం వేడిగా ఉన్నప్పుడు లేదా డీహైడ్రేషన్‌లో ఉన్నప్పుడు ఎక్కువ నీరు తాగాలని మీకు అనిపిస్తే, ఒకేసారి ఎక్కువగా తాగకండి. ఒక గ్లాసులో నీళ్ళు తీసుకుని అందులో కాస్త ఉప్పు వేయాలి. ఇది నీటి విషాన్ని కలిగించదు. అంతే కాకుండా కొబ్బరినీళ్లు, నిమ్మరసం, తాజా పండ్ల రసం తాగడం వల్ల దాహం తీరడంతో పాటు నీరు విషపూరితం అయ్యే ప్రమాదం ఉండదు. మీరు వేడి వాతావరణంలో బయటకు వెళ్లినప్పుడల్లా, మీ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడానికి వస్తువులను తీసుకెళ్లండి. నీరు కాకుండా, అధిక నీటి శాతం ఉన్న పండ్లను తీసుకెళ్లండి. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి కొబ్బరి నీరు ఉత్తమ ఎంపిక. దీని కారణంగా దాహం వేయదు మరియు ఎక్కువ నీరు త్రాగకుండా ఉంటారు. మరో గమనించదగ్గ విషయం హైడ్రేటెడ్‌గా ఉండటం ఎంత ముఖ్యమో, మితంగా నీరు తాగడం మరియు శరీర అవసరాలపై శ్రద్ధ చూపడం కూడా చాలా ముఖ్యం. సాధారణంగా, సిఫార్సు చేయబడిన రోజువారీ నీటి తీసుకోవడం వయస్సు, బరువు మరియు కార్యాచరణపై ఆధారపడి ఉంటుంది. అయితే, మంచి ఆరోగ్యం కోసం నీరు ఎక్కువగా తాగడం మానుకోవాలి.








# కోర్ట్ హీరో హీరోయిన్ 'బ్యాండ్ మేళ్లం'



నాని సమర్పణలో రామ్ జగదీష్ దర్శకత్వంలో రూపొంది ఈ ఏడాది ఆరంభంలో వచ్చిన 'కోర్ట్' మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఒక సోషల్ మెసేజ్‌తో పాటు, యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా సాగిన కోర్ట్ డ్రామా 'కోర్ట్' ఈ ఏడాది మేటి చిత్రాల్లో ఒకటిగా నిలిచిన విషయం తెల్సిందే. కోర్ట్ సినిమాలో ప్రధాన పాత్రలో ప్రియదర్శి నటించారు. ఇంకా సినిమాలో చందు పాత్రలో రోషన్, జాబిలి పాత్రలో శ్రీదేవి నటించిన విషయం తెల్సిందే. ప్రియదర్శికి నటుడిగా మంచి మార్కులు దక్కితే, రోషన్ ఇంకా శ్రీదేవికి స్టార్‌డం దక్కింది. ఇద్దరూ కోర్ట్ సినిమా తర్వాత చాలా బిజీ అయ్యారు. ఇప్పటికే శ్రీదేవి తమిళ్‌లో ఒక పెద్ద సినిమాలో హీరోయిన్‌గా నటించే అవకాశం దక్కింది. తెలుగు అమ్మాయి కావడంతో తెలుగులో స్టార్ హీరోల సినిమాలు రాకపోవచ్చు. కానీ మరో తెలుగు సినిమాలో హీరోయిన్‌గా నటించే అవకాశం దక్కింది. రోషన్, శ్రీదేవిల కొత్త సినిమా కోర్ట్ వంటి సూపర్ హిట్‌తో రోషన్, శ్రీదేవిల పెయిర్‌కి మంచి టాక్ దక్కింది. హిట్ పెయిర్‌గా వీరిని పిలుస్తున్నారు. ఈ సమయంలో వీరిద్దరి కాంబోలో మరో సినిమా వస్తే ఖచ్చితంగా విడుదలకు ముందే హిట్ టాక్ వస్తుంది. అందుకే వారి హిట్ పెయిర్‌ను సద్వినియోగం చేసుకోవడం కోసం కొత్త సినిమాను మొదలు పెట్టారు. ఇప్పటి వరకు అధికారికంగా ప్రకటన రాలేదు. కానీ ఇప్పటికే సినిమాకు సంబంధించిన షూటింగ్ జరుగుతుందనే వార్తలు వస్తున్నాయి. సినీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాకు 'బ్యాండ్ మేళ్లం' అనే టైటిల్‌ను అనుకుంటున్నారట. టైటిల్ కాస్త విభిన్నంగా ఉండటంతో ఖచ్చితంగా ఇది ఒక రొమాంటిక్ లవ్ డ్రామా అయ్యి ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. తెలుగులో మరో క్రేజీ కాంబో ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌తో శ్రీదేవికి పాపులారిటీ శ్రీదేవి ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చేస్తూ పాపులర్ అయింది. లక్కీగా కోర్ట్ సినిమా యూనిట్ సభ్యుల కంట పడటంతో శ్రీదేవి పంట పడింది. ఇన్‌స్టాలో కోర్ట్ సినిమా విడుదలకు ముందు ఉన్న ఫాలోవర్స్ సంఖ్యతో పోల్చితే ఇప్పుడు ఆమె ఫాలోవర్స్ సంఖ్య భారీగా పెరిగింది. శ్రీదేవి నటిగా ఇండస్ట్రీలో బిజీ అవ్వాలని కోరుకుటుంది. హీరోయిన్‌గా ముందు ముందు పెద్ద హీరోలతో చేయాలని ఆశ పడుతుంది. అయితే తెలుగు ఇండస్ట్రీలో తెలుగు అమ్మాయిలకు ప్రోత్సాహకం తక్కువగా ఉంటుంది. అందుకే ఈమె తెలివిగా తమిళ సినిమాలను సైతం సమాంతరంగా చేయాలని పెట్టుకుంది. అక్కడ హిట్స్ పడితే ఖచ్చితంగా టాలీవుడ్ నుంచి పెద్ద హీరోల సినిమాల్లో నటించేందుకు పిలుపు రావచ్చు. రజినీ సర్ అడిగే వరకు చెప్పలేదు ఒటలవతీబితిబవఎవనిబి సలార్ లో పవర్ ఫుల్ పాత్రలో రోషన్ ఇక రోషన్ విషయానికి వస్తే చిన్నప్పటి నుంచి సినిమాల్లో కనిపిస్తూనే ఉన్నాడు. గత పదేళ్లుగా ఇతడు బాల నటుడిగా కొనసాగుతున్నాడు. కోర్ట్ సినిమా ముందు కూడా సలార్ సినిమాలో రోషన్ కనిపించిన విషయం తెల్సిందే. చేసింది చిన్న పాత్ర అయిన మంచి గుర్తింపును సలార్ తెచ్చి పెట్టింది. ఆ సినిమా వల్లే కోర్ట్ సినిమా ఆఫర్ వచ్చింది అనేది సమాచారం. ఆ విషయం పక్కన పెడితే రోషన్ ముందు ముందు మరిన్ని సినిమాలు చేయాలని ఆశపడుతున్నారు. వయసుకు తగ్గట్లుగా టీనేజ్ లవ్ స్టోరీస్ సినిమాలను ఎంపిక చేసుకుంటున్నాడు. ఆ మధ్య ఈటీవీ విన్‌లో ఇతడు నటించిన ఏఐఆర్ వెబ్ సిరీస్ వచ్చింది. ఆ వెబ్ సిరీస్‌కి మంచి స్పందన దక్కింది. అందులోనూ అతడి నటనకు మంచి మార్కులు దక్కాయి. పర్ఫామెన్స్ దెబ్బకు దద్దరిల్లిన ఆడిటోరియం! కోర్ట్ వంటి సూపర్ హిట్ తర్వాత రోషన్, శ్రీదేవి కలిసి నటించబోతున్న నేపథ్యంలో తప్పకుండా అంచనాలు భారీగా ఉంటాయి. దానికి తోడు విభిన్నమైన బ్యాండ్ మేళ్లం అంటూ టైటిల్‌ను పెట్టడం ద్వారా మరింతగా సినిమాకు పాపులారిటీ దక్కే అవకాశాలు ఉన్నాయి. ముందు ముందు వీరి కాంబోలో మరిన్ని సినిమాలు వస్తాయేమో చూడాలి. బ్యాండ్ మేళ్లం సినిమా హిట్ అయితే తప్పకుండా మరిన్ని సినిమాలు వీరి కాంబోలో వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. త్వరలో బ్యాండ్ మేళ్లంకు సంబంధించిన మరిన్ని విషయాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి.




# రాజా సాబ్ కు సంక్రాంతి ఆలోచన




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా ది రాజా సాబ్. ఈ సినిమా మొదలైనప్పుడు ముందు ఎవరికీ పెద్ద అంచనాలు లేవు. ఇంకా చెప్పాలంటే మారుతితో సినిమా ఏంటని అసలు సినిమా చేయొద్దని కూడా ఫ్యాన్స్ సోషల్ మీడియాలో గోల చేశారు. కానీ అవేవీ పట్టించుకోకుండా ప్రభాస్, మారుతిని నమ్మి ముందుకెళ్లారు. ఫస్ట్ లుక్ తో సినిమాపై నమ్మకం ఆఖరికి ప్రభాస్ నమ్మకమే నిజమైంది. ఎప్పుడైతే ది రాజా సాబ్ సినిమా నుంచి ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేశారో అప్పట్నుంచి సినిమాపై పాజిటివ్ బజ్ ఏర్పడింది. ఇక గ్లింప్స్ అయితే ఫ్యాన్స్ తో పాటూ అందరినీ బాగా ఆకట్టుకుంది. దీంతో ది రాజా సాబ్ సినిమాపై విపరీతమైన బజ్, క్రేజ్ ఏర్పడింది. వాస్తవానికైతే రాజా సాబ్ ఎప్పుడో రిలీజవాల్సింది. పలుమార్లు వాయిదా కానీ షూటింగ్ లేటవడం వల్ల రాజా సాబ్ ఇప్పటికే పలుమార్లు వాయిదా పడుతూ వచ్చి ఇప్పుడు డిసెంబర్ 5న రిలీజ్ డేట్ ను ఫిక్స్ చేసుకుంది. ఎప్పుడో షూటింగ్ ఆఖరి దశలో ఉందని చెప్పినప్పటికీ ఇంకా రాజా సాబ్ షూటింగ్ పూర్తి కాలేదు. తాజా సమాచారం ప్రకారం ది రాజా సాబ్ సినిమాకు సంబంధించిన వీఎఫ్ఎక్స్ పనులు అక్టోబర్ చివరి నాటికి పూర్తవుతాయట. సంక్రాంతి రిలీజ్ ఆలోచనలో.. నవంబర్ లో సాంగ్, మిగిలిన చిన్న చిన్న వర్క్స్ ను పూర్తి చేసి డిసెంబర్ కు కాపీ రెడీ అయిపోతుందని, అన్నీ చూసుకుని సంక్రాంతికి రిలీజ్ చేస్తే బావుంటుందని మేకర్స్ ఆలోచిస్తున్నారట. ఇదే నిజమైతే డిసెంబర్ 5 నుంచి కూడా రాజా సాబ్ మరో వాయిదా పడటం ఖాయమవుతుంది. ఇప్పటికే షూటింగ్ మొదలై చాలా కాలమవుతున్న నేపథ్యంలో ఈ సినిమా బడ్జెట్ విపరీతంగా పెరిగింది. కాబట్టి బడ్జెట్ ను దృష్టిలో పెట్టుకుని మేకర్స్ రాజా సాబ్ ను వీలైనంత వరకు సోలో రిలీజ్ చేసుకోవడమే బెటర్ అని అందరూ సలహాలిస్తున్నారు. మరి మేకర్స్ ఏం ఆలోచిస్తున్నారో చూడాలి. ప్రభాస్ కెరీర్లోనే మొదటిసారి కాగా ది రాజా సాబ్ సినిమాతో ప్రభాస్ తన కెరీర్లోనే మొదటిసారి హార్రర్ కామెడీ థ్రిల్లర్ జానర్ లో సినిమా చేస్తున్నారు. ఈ సినిమాలో ప్రభాస్ డ్యూయల్ రోల్ లో కనిపించనుండగా, మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తున్న ఈ సినిమాకు తమన్ సంగీతం అందిస్తుండగా, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ భారీ బడ్జెట్ తో రాజా సాబ్ ను నిర్మిస్తోంది.

# స్పిరిట్' హీరోయిన్‌కి ఊరట దక్కినట్లేనా...!




ఇండస్ట్రీలో అడుగు పెట్టిన దాదాపు ఐదేళ్ల తర్వాత 'యానిమల్' సినిమాతో త్రిప్తి డిమ్రికి బ్రేక్ దక్కింది. రణబీర్ కపూర్ హీరోగా సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో వచ్చిన యానిమల్ సినిమాలో త్రిప్తి చిన్న పాత్రలోనే నటించింది. అయినా కూడా హీరోయిన్‌గా నటించిన రష్మిక మందన్న పాత్ర కంటే త్రిప్తి పాత్రకు వెయిట్ ఎక్కువ లభించింది. అంతే కాకుండా ఆ సినిమాతో త్రిప్తి బాలీవుడ్‌లో ఒక్కసారిగా స్టార్ అయింది. యానిమల్ విడుదలకు ముందు త్రిప్తి ఇండస్ట్రీలో సగానికి పైగా తెలియదు. కానీ ఎప్పుడైతే యానిమల్ హిట్ పడిందో అప్పటి నుంచి త్రిప్తి గురించి చర్చ మొదలైంది. 2023 చివర్లో యానిమల్ సినిమాతో వచ్చిన త్రిప్తికి ఆ ఒక్క సినిమా కారణంగా గత ఏడాది అంటే 2024లో ఏకంగా మూడు సినిమాలు చేసే అవకాశం దక్కింది. త్రిప్తి వరుస సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సందడి చేసింది. షురూ ధడక్ 2 కి పాజిటవ్ రెస్పాన్స్ గత ఏడాదిలో త్రిప్తి నటించిన బాడ్ న్యూజ్, విక్కీ విద్యా కా వో వాలా వీడియో, భూల్ భులయ్యా 3 సినిమాలు విడుదల అయ్యాయి. మూడు సినిమాలు కమర్షియల్‌గా అనుకున్న స్థాయిలో ఆడలేదు. దాంతో త్రిప్తి పై మెల్ల మెల్లగా నెగిటివిటీ ప్రారంభం అయింది. ఈ ఏడాది అది కాస్త ఎక్కువ అయింది. త్రిప్తిని కావాలని కొందరు బాలీవుడ్‌కు చెందిన సీనియర్ హీరోయిన్స్ పీఆర్ టీమ్స్ టార్గెట్ చేశాయి, నెగిటివ్‌గా ప్రచారం చేస్తున్నారు అనే చర్చ మొదలైంది. ఆ సమయంలో ప్రభాస్ స్పిరిట్ సినిమా నుంచి దీపికా పదుకునేను తొలగించి త్రిప్తిని ఎంపిక చేయడంతో ఒక్కసారిగా ఆమె గురించిన చర్చ జరగడం మొదలైంది. త్రిప్తిని డీగ్రేడ్ చేస్తూ విమర్శలు చేసిన వారు చాలా మంది ఉన్నారు. వరుసగా ఫ్లాప్స్ పడుతున్న సమయంలో, తీవ్రమైన విమర్శలు ఎదుర్కొంటున్న సమయంలో త్రిప్తికి 'ధడక్ 2' కాస్త ఊరట కలిగించిందని చెప్పాలి. జాన్వీ కపూర్ ధడక్ కి సీక్వెల్‌గా ధడక్ 2.. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించిన మొదటి చిత్రం ధడక్. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకోక పోయినా జాన్వీ మొదటి సినిమా కావడం వల్ల అందరికీ గుర్తుండి పోయింది. అందుకే ఆ ఫ్రాంచైజీలో లవ్ స్టోరీతో సిద్దాంత్ చతుర్వేది హీరోగా త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటించిన 'ధడర్ 2' వచ్చింది. సినిమాకు మొదటి నుంచి కూడా కాస్త నెగటివ్ ప్రచారం ఉంది. దాంతో ఓపెనింగ్ ఆశించిన స్థాయిలో అందుకోలేదు. కానీ సినిమా విడుదల తర్వాత మెల్ల మెల్లగా మౌత్ టాక్‌తో పాజిటివ్ కలెక్షన్స్ వైపు అడుగులు పడుతున్నాయి. రెండో వారంకు ఖచ్చితంగా సినిమా పుంజుకుంటుందనే నమ్మకంను మేకర్స్‌తో పాటు, బాక్సాఫీస్ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఆ విషయంలోనూ హీరోలకు పోటీగా తమన్నా



మిల్కీ బ్యూటీ తమన్నా సినిమా ఇండస్ట్రీలో సుదీర్ఘ కాలంగా కొనసాగుతోంది. దశాబ్దంకు పైగా స్టార్ హీరోయిన్‌గా టాలీవుడ్‌లో వెలుగు వెలిగిన తమన్నా ఇప్పుడు కాస్త ప్రాధాన్యత తక్కువ ఉన్న పాత్రలు చేస్తూ, సీనియర్ హీరోల సినిమాల్లో పెద్దగా ప్రాముఖ్యత లేని సినిమాలు చేయడం మనం చూస్తున్నాం. తమన్నా క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు, కానీ ఆమె వయసు పెరగడం వల్ల ఆఫర్లు తగ్గుతూ వచ్చాయి. అందం విషయంలో మునుపటితో పోల్చితే ఏమాత్రం తగ్గని కారణంగా సోషల్ మీడియాలో ఈమె షేర్ చేసే అందాల ఆరబోత ఫోటోలకు మంచి స్పందన ఉంటుంది. పైగా తమన్నా ఎప్పుడూ ఏదో ఒక కారణం చేత వార్తల్లో ఉండటం వల్ల ఆమె గురించి అభిమానులు ఎప్పుడూ మాట్లాడుకుంటూనే ఉన్నారు. షురూ తమన్నా కొత్త వ్యాపారంకు ఏర్పాట్లు సినిమాల్లో ఆఫర్లు తగ్గడంతో తమన్నా వ్యాపారంలో అడుగు పెట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మధ్య కాలంలో చాలా మంది హీరోలు ఒక వైపు నటిస్తూనే మరోవైపువ్యాపారం లోఅడుగు పెడుతున్నారు. రెండు పడవల ప్రయాణం అన్నట్టుగా కాకుండా వ్యాపారాల్లో కేవలం పెట్టుబడి వరకు పరిమితం అవుతున్నారు. సన్నిహితులతో ఆ వ్యాపారాలు రన్ చేయిస్తున్నారు. టాలీవుడ్‌లో ఉన్న దాదాపు అందరు హీరోలకు ఏదోరకమైనవ్యాపారం లేదా వ్యాపారాలు ఉన్న విషయం తెల్సిందే. కొందరు రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులు పెట్టడం మనంచూస్తూఉన్నాం.హీరోలకు ఏమాత్రం తగ్గకుండా తమన్నా సైతం వ్యాపారం చేసేందుకు రెడీ అయిందని వార్తలు వస్తున్నాయి. జ్యూవెలరీ వ్యాపారంలో తమన్నా ఫ్యామిలీ ఇప్పటికే తమన్నా ఫ్యామిలీ జ్యూవెలరీ కి సంబంధించిన వ్యాపారం లో ఉంది. తమన్నా బ్రాండ్ ఇమేజ్ కారణంగా ఆ వ్యాపారం బాగానే ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇప్పుడు తమన్నా సరికొత్త వ్యాపారంలో అడుగుపెట్టబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఆ వ్యాపారం ఏంటి అనే విషయంలో క్లారిటీ లేదు. కానీ అందుకు సంబంధించిన బ్యాక్ గ్రౌండ్ వర్క్ జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. తమన్నా ఏ వ్యాపారం లో అడుగు పెట్టినా ఖచ్చితంగా విజయాన్ని సొంతం చేసుకుంటుంది. కనుక ఆమె ముందు ముందు ఏ వ్యాపారాలు చేయబోతుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తోటి హీరోయిన్స్ కొందరు నిర్మాణం వైపు అడుగులు వేస్తున్న నేపథ్యంలో తమన్నా భవిష్యత్తులో ఆ పని కూడా చేసే అవకాశాలు ఉన్నాయి.






Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**